DATE: 15-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

బుధవారం 15 జూన్, 2022

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 64
పేజీలు - 08
వెల: రూ 5/-
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



విద్యార్థుల సంఖ్యా నిష్పత్తి మేరకు టీచర్ పోస్టులు ఉండాలి
రేషనలైజేషన్ విధానమే పరిష్కార మార్గం

5లో



ధర్మపురి సంగీత సౌరభం ?రావులపెల్లి కుశల్

5లో



## అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

### వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మెయిన్స్ పరీక్ష



హైదరాబాద్,జూన్14 :తెలంగాణ గ్రూప్ -1 పోస్టుల భర్తీ ప్రక్రియలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష తేదీ ఖరారుపై మంగళవారం టీఎస్పీఎస్సీ సుదీర్ఘంగా చర్చించింది.గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష తేదీని ఖరారు చేసింది. అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించేందుకు నిర్ణయించింది. మెయిన్స్ పరీక్షలను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష తేదీ ఖరారు చేసింది టీఎస్పీఎస్సీ. అక్టోబరు 16వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది.

- మిగతా 2లో

## నిరుద్యోగులకు ప్రధాని తీపికబురు

### ఏడాదిన్నరలోగా 10లక్షల ఉద్యోగ నియామకాలు

### మిషన్ మోడ్‌లో ప్రభుత్వం రిక్రూట్‌మెంట్

### యుద్ధప్రాతిపదికన నియామకాలు

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పీఎం మోడీ!!

న్యూఢిల్లీ,జూన్14 : దేశంలోని నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం శుభవార్త వెల్లడించారు. వచ్చే ఏడాదిన్నరలోగా మిషన్ మోడ్‌లో భాగంగా దేశంలోని వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, మంత్రిత్వశాఖల్లో 10లక్షలమందిని రిక్రూట్ మెంట్ చేయాలని ప్రధాని మోదీ మంగళవారం కేంద్ర అధికారులను ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మానవ వనరుల స్థితిగతులను సమీక్షించిన తర్వాత మోదీ దిశానిర్దేశర చేసినట్లు ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. నిరుద్యోగ సమస్యపై ప్రతిపక్షాలు తరచూ విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ రంగాల్లో పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్న పోస్టులపై ప్రతిపక్షాలు తరచూ ధ్వజమెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్ని

- మిగతా 2లో

## అన్ని ఆసుపత్రుల్లో బ్లడ్ సెపరేటర్లు



- రాష్ట్రంలో మరిన్ని బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు
- వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే లో మంత్రి హరీష్ రావు
- నలుగురు ఎమ్మెల్యేలకు సన్మానం
- రక్తదానం చేసిన ఎంపీ సంతోష్ కుమార్

సికింద్రాబాద్, జూన్ 14 ( ప్రజామంటలు) : రాష్ట్రానికి ప్రతి ఏటా 4 లక్షల యూనిట్ల బ్లడ్ అవసరం ఉంటే 3 లక్షల 7 వేల యూనిట్లు మాత్రమే సేకరించగలుగుతున్నామని, ఇంకా 93 వేల యూనిట్ల రక్తం కొరత ఉందని, డోనేట్ చేసిన బ్లడ్ వేస్టేజీ కాకుండా త్వరలో ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ సెపరేటర్ మెషిన్ లను అందుబాటులోకి తేనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గాంధీ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే వేడుకలకు ముఖ్య

- మిగతా 2లో

## సైన్యంలో కొత్తగా అగ్నిపథ్ పథకం

నాలుగేళ్ల స్వల్పకాలిక ఉద్యోగం

సైన్యం ఎంపికలతో అమలుకు శ్రీకారం

2





## పెట్టుబడిదారులకు ప్రభుత్వం అండ

### అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తున్నాం

### ఓపెన్ బ్లూ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూన్14 :
పెట్టుబడిదారుల పట్ల తమ ప్రభుత్వం విధేయతతో ఉంటుందని మంత్రి కేటీఆర్ అన్నారు. తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేవారికి.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర రాబడిని పెంచుతున్న సంస్థలకు తప్పకుండా ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. స్థానికంగా పెట్టుబడులు, తయారీ యూనిట్లు పెట్టేవారికోసం ఇప్పటికే వివిధ పాలసీలు తీసుకొచ్చామన్నారు. హైటెక్ సిటీ హుడా టెక్నో ఎన్‌క్లేవ్‌లో జాన్సన్ కంట్రోల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన ఓపెన్ బ్లూ ఇన్నోవేషన్ సెంటర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. భారత్‌లో టాలెంట్ ఉన్న ఉద్యోగులకు కొదవ లేదన్నారు. వ్యాపార విస్తరణ చేయడంతోపాటు తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పినందుకు జాన్సన్ కంట్రోల్ సంస్థకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. పెట్టుబడులకు ఒకేఒక్క గమ్యస్థానం హైదరాబాద్ అని, ఇకపై దేశంలోని ఏ రాష్ట్రం వైపు చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జాన్సన్ కంట్రోల్ సంస్థ దశాబ్ద కాలంగా ఇక్కడ వ్యాపారం చేస్తున్నదని, హైదరాబాద్

- మిగతా 2లో

## ప్రజానాడి




## గౌరవెల్లి భూ నిర్వాసితులపై దాడి అమానుషం

- తెలంగాణ హామీలను విస్మరించి పాలిస్తున్న కెసిఆర్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సీపీఐ నేత నారాయణ

హైదరాబాద్,జూన్14 : సిద్ధిపేట జిల్లా గౌరవెల్లి భూ నిర్వాసితులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నేత నారాయణ డిమాండ్ చేశారు. రైతులను అన్యాయంగా ఈడ్చుకెళ్లడం దారుణమన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో సీపీఐ పాత్ర కూడా ఉందని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా సీపీఐ కాపాడిందన్నారు. కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తానన్న కేసీఆర్.. మాటలకే పరిమితమయ్యారని విమర్శించారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ముఖ్యమంత్రి
కేసీఆర్ మాట ప్రకారం.. అల్లుడు హరీశ్ రావు కుర్చీ వేసుకుని కూర్చుని బాధితులకు న్యాయం చేయాలని నారాయణ అన్నారు. గౌరవెల్లి భూ నిర్వాసితులపై జరిగిన దాడిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. భూ నిర్వసితులపై పోలీసు యంత్రాంగం ఆకారణంగా చితకబాదారని ఆయన మండిపడ్డారు.

- మిగతా 2లో

## రాజకీయ ప్రయోజాల కోసమే ఈడీ కేసులు

బీజేపీ విద్వేష భావజాలాన్ని తిప్పికొట్టాల్సిందే

కుట్రలు బయటపడతాయనే భయంతోనే ఈడీతో కేసులు

నేషనల్ హెరాల్డ్ పత్రికతో బండారం బయట పడుతుందన్న భయం

కాంగ్రెస్‌కు ప్రజల ఆదరణ పెరగడంతో మోడీ ద్వయం కుట్రరాజకీయాలు

ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నాలో రేవంత్, భట్టిల విమర్శలు



హైదరాబాద్,జూన్14:
రాజకీయ ప్రయోజనాల కోసమే రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై ఈడీతో కేసులు పెట్టిస్తున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే 14 ఏళ్ల తర్వాత ఈ కేసులను మళ్లీ తెరపైకి తెచ్చారన్నారు. అయితే ఈ కుట్రలను కాంగ్రెస్ తిప్పికొట్టి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈడీ పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్రం వైఖరిని నిరసిస్తూ టీ కాంగ్రెస్ హైదరాబాద్ ఈడీ ఆఫీస్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. బీజేపీ విద్వేష

- మిగతా 2లో

# నిరుద్యోగులకు ప్రధాని తీపికబురు

మొదటిపేజీ తరువాయి..

కేంద్రప్రభుత్వ శాఖలు,మంత్రిత్వ శాఖలలో మానవ వనరుల స్థితిని సమీక్షించారు రాబోయే 1.5 సంవత్సరాలలో 10 లక్షల మందిని మిషన్ మోడ్‌లో ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేయాలని ఆదేశించింది' అని పీఎంఓ ట్వీట్‌లో పేర్కొంది.

"ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని శాఖలు మరియు మంత్రిత్వ శాఖలలో మానవ వనరుల స్థితిని సమీక్షించారని పేర్కొంది. రాబోయే 18 నెలలలో 10 లక్షల మందిని ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేయనుందని పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు త్వరలో రిక్రూట్మెంట్ డ్రైవ్ ప్రారంభమవుతుందని ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. ఇదిలా ఉంటే దేశంలో ఉద్యోగాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. నిరుద్యోగ సమస్యపై కాంగ్రెస్ పార్టీ పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తోంది. ఇక ఇటీవల మంత్రి కేటీఆర్ కూడా నిరుద్యోగ సమస్య పై ప్రధాని నరేంద్ర మోడీ కి లేఖ రాశారు. నిరుద్యోగ సమస్యపై ప్రతిపక్షాలు తరచూ విమర్శిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ రంగాల్లో పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్న



పోస్టులపై తరచూ చెలరేగుతున్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వ శాఖలలోని ఖాళీలను భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇక ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం వెతుకుతున్న వారందరికీ ఇది శుభవార్త. కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు ప్రభుత్వంలో అందుబాటులో ఉన్న ఖాళీల స్వభావం మరియు స్థాయి గురించి ప్రస్తుతం కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన మరింత సమాచారం కొన్ని నెలల్లో విడుదల చేయబడుతుందని భావిస్తున్నారు. ఇక ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయి? నోటిఫికేషన్లు ఎప్పుడు రానున్నాయనేది కూడా తెలియాల్సి ఉంది. మరోవైపు రాబోయే ఏడాదిన్నర కాలంలో 10లక్షల ఉద్యోగాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించినట్టు పీఎంవో చేసిన ట్వీట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎనిమిదేళ్ల క్రితం యువతకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారనీ.. అలాగే ఇప్పుడు 10లక్షల ప్రభుత్వ ఉద్యోగాల వంతు వచ్చిందంటూ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఈ ప్రభుత్వం నకిలీ కాదు.. మహా నకిలీ అంటూ విమర్శించారు. ప్రధాని ఉద్యోగాలు సృష్టించడంలో కాదు.. ఉద్యోగాలపై వార్తలు తయారుచేయడంలో నిపుణులంటూ ట్విటర్‌లో పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీ చేయాలని మోదీ ఈరోజు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

మరోవైపు, ఇదే అంశంపై భాజపా ఎంపీ వరుణ్ గాంధీ కూడా స్పందించారు. కొత్తగా 10లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నందుకు కృతజ్ఞతలు చెబుతూనే గతంలో కేంద్రం ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేస్తూ.. 'నిరుద్యోగ యువత ఆవేదనను అర్థం చేసుకున్నందుకు ప్రధాని మోదీకి థాంక్స్. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు మంజూరై, ఖాళీగా ఉన్న కోటికిపైగా ఖాళీలను భర్తీ చేయాలి. అందుకోసం తగిన ప్రయత్నాలు చేయాలి. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు సత్వర చర్యలు చేపట్టాలి" అని సూచించారు.

## పెట్టుబడిదారులకు ప్రభుత్వం అండ

మొదటిపేజీ తరువాయి..

ఎంతలా అభివృద్ధి చెందిందో, రాష్ట్రంలో ఎన్ని వ్యాపార అవకాశాలు ఉన్నాయో, ఇక్కడ ఎంత సులభంగా వ్యాపారం చేయవచ్చో ఇప్పటికే అర్థమై ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ సెంటర్ టీ-హబ్, టీ-సెల్ హైదరాబాద్‌లో ఉన్నాయని తెలిపారు. ఇమేజ్ టవర్స్, ప్రపంచ స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. మాన్యుఫ్యాక్చరింగ్ రంగానికి హైదరాబాద్ అడ్డాగా మారబోతున్నదని వెల్లడించారు. ఇక్కడ అద్భుతమైన మౌలిక వసతులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి రంజిత్ రెడ్డి, సెక్రటరీజయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

### గౌరవెల్లి భూ నిర్వాసితులపై
## దాడి అమానుషం

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ మాట ప్రకారం.. అల్లుడు హరీశ్ రావు కుర్చీ వేసుకుని కూర్చుని బాధితులకు న్యాయం చేయాలని నారాయణ అన్నారు. గౌరవెల్లి భూ నిర్వాసితులపై జరిగిన దాడిపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. భూ నిర్వసితులపై పోలీసు యంత్రాంగం ఆకారణంగా చితకబాదారని ఆయన మండిపడ్డారు.

గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఎకరానికి 10 లక్షలు ఇచ్చి ప్రాజెక్టు కోసం భూమిని స్వీకరించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవెల్లి భూ నిర్వాసితులను నుండి భూమిని అన్యాయంగా లాకుంటున్నారని నారాయణ అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సీఎం అత్తగారి గ్రామాన్ని నెత్తి మీద పెట్టుకుంటున్నాడని నారాయణ ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో డబల్ బెడ్రూమ్ ఇల్లు, మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం వాటిని ఎక్కడా అమలు చేయడం లేదన్నారు. సీఎం కేసీఆర్ కుర్చీ వేసుకుని డబల్ బెడ్ ఇండ్లు కట్టిస్తాం అని హామీ ఇచ్చారు. కానీ కట్టకుండా ప్రజలను మోసం చేశాడు ఆరోపించారు. భూ నిర్వాసితుల ఇళ్లల్లోకి చొరబడి వారి ఇళ్లను, గుడిసెలను కాల్చి వేస్తున్నారని.. గుడిసెలు దగ్ధం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని నారాయణ ప్రశ్నించారు. రాష్ట్ర సంపదను సంపన్నులకే కాదు, పేదల కూడా కాస్త పంచాలి. రాష్ట్రంలో భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పోలీస్ శాఖ వత్తాసు పలుకుతోందని ధ్వజమెత్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను నమ్ముకుంటే కేసీఆర్ ఒంటరి అయిపోతాడు. కేసీఆర్ ప్రజలను నమ్ముకోవాలి అని నారాయణ హెచ్చరించారు. నాడు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేరడం లేదు.. నేడు దానికి విరుద్ధంగా టిఆర్ఎస్ సర్కారు పాలన సాగుతోందని నారాయణ విమర్శించారు.

## కేసీఆర్ ట్రాప్‌లో ఉండవల్లి

మొదటిపేజీ తరువాయి..

సీఎం కేసీఆర్ భేటిపై రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ బీజేపీపై పోరాడితే..కేసీఆర్ చేసిన అవినీతి పై బీజేపీ ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనపై ఉండవల్లి రాసిన రెండు పుస్తకాలలో తెలంగాణ ఏర్పాటునే తప్పు బట్టారు. తెలంగాణ కోసం పోరాడిన కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి , పొన్నం ప్రభాకర్‌ను విమర్శించారు. అలాంటి వ్యక్తిని కేసీఆర్ ఇంటికి పిలిచి మాట్లాడారు. సార పాతదే..సీసా కొత్తది అన్నట్లు.. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తారట.. కేసీఆర్ పక్కన ఉన్న వాళ్లంతా..బీహార్ వాళ్లే.. టీఆర్ఎస్ కాదు.. అది బీహార్ పార్టీ..తెలంగాణను వ్యతిరేకించిన ఉండవల్లిని కేసీఆర్ దగ్గరకు తీస్తే..తెలంగాణ సమాజం ఊరుకోదని అన్నారు.

## అంతర్జాతీయ పరిణామాలతో మళ్లీ దిగివస్తున్న పసిడి ధరలు

ముంబై,జూన్14: ఇటీవలి కాలంలో ఆకాశానికి చేరిన బంగారం ధరలు గ్లోబల్ మార్కెట్ల సంకేతాలతో దిగి వస్తున్నాయి. బంగారం ధరలతోపాటు వెండి ధర కూడా మంగళవారం క్షీణించింది. అంతర్జాతీయంగా ధరలు ఏడు రోజుల కనిష్టానికి చేరగా, దేశీయంగా 10 గ్రాముల బంగారం ధర ఏకంగా వెయ్యి రూపాయలు పతనమైంది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రా. 24 క్యారెట్ల బంగారం ధర 52,760 వద్ద ఉంది. వెండి ధర కిలోకి 1500 రూపాయలు క్షీణించి 61,500గా ఉంది. దేశీయ మార్కెట్లలో మే నెల అంతా వెండి బంగారం ధరలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. రెండు రోజుల క్రితం నెల రోజుల



గరిష్టాన్ని తాకిన పసిడి ధర ఈ రెండు రోజుల్లో రూ.1300 మేర తగ్గడం విశేషం. ద్రవ్యోల్బణ నియంత్రణకోసమే వడ్డీ రేటును పెంచనుందని అంచనా. ఇది పసిడి ధరలకు నెగిటివ్‌గా ఉంటుందని, ఈ స్థాయిలలో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అటు ఎంసీఎక్స్ గోల్డ్ ఆగస్ట్ ఫ్యూచర్స్ 0.4 శాతం క్షీణించి10 గ్రాముల ఇంట్రాడే కనిష్ట స్థాయి రూ.50,445కి చేరుకుంది. వెండి ధరలు కూడి ఇద్దే బాట పట్టాయి. జూలై ఫ్యూచర్స్ 0.7 శాతం తగ్గి కిలోకు రూ. 59,867 వద్దకు పడిపోయింది. యూఎస్ ఫెడ్ తన వడ్డీ రేటును దాదాపు 50 బీపీఎస్ పాయింట్లు పెంచననుందని ఇదిడాలర్‌కు మరింత బలమని పెట్టబడిదారులు భావిస్తున్నారు. చైనాలో మాంద్యం భయాలు, రికార్డు స్థాయికి బలపడుతున్న డాలరు, అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఒక వారం కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. మరోవైపు తాజా కోవిడ్ ఆంక్షలతో గ్లోబల్‌గా ఆయిల్ ధరలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. గత సెషన్‌లో 78.03 వద్ద స్థిరపడిన దేశీయ కరెన్సీ రూపాయి మంగళవారం అమెరికా డాలర్‌తో 78.02 వద్ద ప్రారంభమై 77.98 వద్ద ముగిసింది. ఇక డాలర్ 20 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుంది. అటు స్టాక్‌మార్కెట్లో సోమవారం నాటి బ్లడ్ బాత్ ఛాయలు మంగళవారం కూడా కనిపించాయి. రోజంతా లాభనష్టాల మధ్య ఊగిస లాడిన సూచీలు చివరకు కనీస మద్దతు స్థాయిలకు దిగువన ముగిసాయి.

## సైన్యంలో కొత్తగా అగ్నిపథ్ పథకం

### నాలుగేళ్ల స్వల్పకాలిక ఉద్యోగం

### సైన్యం ఎంపికలతో అమలుకు శ్రీకారం



న్యూఢిల్లీ,జూన్14 : నాలుగేళ్ల కాలపరిమితితో సైన్యంలో పనిచేసే సరికొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించింది. అగ్నిపథ్ పేరుతో ఈ సర్వీసును ప్రారంభించింది. త్రివిధ దళాల్లో చేరి దేశానికి సేవచేయాలనుకునే యువతకు కేంద్రం చక్కని అవకాశం కల్పించింది. సాయుధ బాలగాల నియామక పక్రియలో నూతన విధానం తీసుకొచ్చింది. నాలుగేళ్ల కాలపరిమితితో సైన్యంలో పనిచేసేలా 'అగ్నిపథ్' పేరుతో సర్వీసును ప్రారంభించింది. ఈ మేరకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటన చేశారు. భద్రతా వ్యవహారాల కేబినెట్ ఉపసంఘం ఆమోదం తర్వాత కీలక విధానంపై నిర్ణయం తీసుకున్నట్లు రాజనాథ్ సింగ్ వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా ఎంపికైన 'అగ్నివీరుల'కు మంచి వేతనం లభిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. నాలుగేళ్ల తర్వాత రిటైర్మెంట్ ప్యాకేజ్ సైతం అందుతుందని చెప్పారు.అధికారులు, సైనికుల విభాగాల్లో అగ్నిపథ్ సర్వీసును ప్రారంభించాలని మూడేళ్ల క్రితమే ఆర్మీ వర్గాలు భావించాయి. అయితే, రెండేళ్లుగా కరోనా కారణంగా ఇవేవీ అమలుకు నోచలేదు. తాజాగా సైనికుల విభాగం వరకు అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తద్వారా ఆర్మీలో వేతనాలు, పింఛన్ల భారం తగ్గించవచ్చని భావిస్తోంది. మిగులు నిధులతో ఆర్మీ ఆధునికీకరణకు వెసులుబాటు లభించనుంది. తక్కువ కాలపరిమితి(షార్ట్) సర్వీసు కమిషన్ కింద యువతకు అవకాశం ఇవ్వడం ద్వారా ప్రస్తుతం ఆర్మీ బెటాలియన్లలో సగటు వయసు 35-36 ఏళ్ల నుంచి 25-26 ఏళ్లకు తగ్గనుంది.

## అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి గ్రూప్-1 పరీక్ష కావడంతో ప్రాధాన్యత ఏర్పడింది. సాధారణంగా గ్రూప్ -1 పరీక్షలు కాంపిటీషన్ అధికంగా ఉంటుంది. డిప్యూటీ కలెక్టర్, డీఎస్పీ పోస్టులు సాధిస్తే భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ అయ్యే అవకాశం ఉండటంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున పోటీపడుతున్నారు. రికార్డు స్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. జూన్ 4 నాటికి మొత్తం 503 పోస్టులకు 3,80,202 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు టీఎస్పీఎస్సీ తెలిపింది. ఒక్కోపోస్టుకు సరాసరి 756 మంది చొప్పున పోటీపడుతున్నారు. వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహించే అవకాశముందని టీఎస్‌పీఎస్సీ పేర్కొంది. తెలంగాణ గ్రూప్-1 నోటిఫికేషన్ లో మొత్తం 503 పోస్టులు ఉన్నాయి. ఇందులో 225 మహిళలకు రిజర్వ్ చేశారు. ఈ పోస్టులకు 1,51,192 మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే ఒక్కో పోస్టుకు సగటున 672 మంది పోటీపడుతున్నారు. దివ్యాంగుల కేటగిరీలో 24 పోస్టులకు 6,105 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు 254 మంది చొప్పున పోటీపడనున్నారు. ఈసారి గ్రూప్ -1 పోస్టులుకు 51,553 మంది ప్రభుత్వ ఉద్యోగులు సైతం దరఖాస్తు చేసుకున్నారు.

గ్రూప్ -1 పోస్టులు శాఖలవారీగా వివరాలు
జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పోస్టులు - 5
అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు - 40
అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పోస్టులు -38
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ పోస్టులు - 20
డీఎస్పీ పోస్టులు - 91
జైళ్లశాఖలో డీఎస్పీ పోస్టులు - 2
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పోస్టులు - 8
జిల్లా ఉపాధి అధికారి పోస్టులు - 2
జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి పోస్టులు - 6
గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్ పోస్టులు - 35
మండల పరిషత్ అభివృద్ధి అధికారి పోస్టులు - 121
జిల్లా పంచాయతీ అధికారి పోస్టులు - 5
సీటీఓ పోస్టులు - 48
డిప్యూటీ కలెక్టర్లు పోస్టులు - 42
అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు - 26
ప్రాంతీయ రవాణా అధికారి పోస్టులు - 4
జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పోస్టులు - 2

### అన్ని ఆసుపత్రుల్లో
## బ్లడ్ సెపరేటర్లు

అతిథిగా హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...హోల్ బ్లడ్ ఒక వ్యక్తికి డోనేట్ చేయడం వలన వేస్టేజ్ ఎక్కువ అవుతుందని, అలాగే కొన్ని సార్లు కాంప్లికేషన్స్ తలెత్తవచ్చని, అలా కాకుండా బ్లడ్ సేపరేటర్ మిషన్ ద్వారా వినియోగిస్తే వైట్ సెల్స్, రెడ్ సెల్స్, ప్లాస్మా ..ఇలా ఎవరికి ఏది అవసరం ఉంటే అది ఇవ్వవచ్చని, దీనివలన ఒక యూనిట్ బ్లడ్ ఒకరికి కాకుండా నలుగురికి ఇచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి మనిషి తన లైఫ్ టైమ్లో 168 సార్లు బ్లడ్ డోనేట్ చేయవచ్చని, రక్తదానం చేయడానికి ఎలాంటి అపోహాలు పెట్టుకోనవసరం లేదన్నారు. ప్రతి మనిషి శరీరంలో 5 నుంచి 6 లీటర్ల బ్లడ్ ఉంటుందని, ఇందులో నుంచి సేకరించేది కేవలం 300 ఎంఎల్ మాత్రమే నని, బ్లడ్ డోనేషన్ తర్వాత ఒకటి, రెండు రోజుల్లో తిరిగి కొత్త బ్లడ్ వస్తుందని అన్నారు. అన్ని దానాల్లో కన్నా రక్త దానం గొప్పదన్నారు. తల్లి తన రక్తాన్ని పంచి మనకు జన్మనిస్తే, మన రక్తం ఇంకోకరికి దానం చేసి ఒక ప్రాణాన్ని నిలబెడుతున్నామన్నారు. తమకు నచ్చిన నేత, మరో ఏదేని ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని బ్లడ్ డోనేషన్ క్యాంపులు పెట్టాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్లడ్ డోనేషన్ చేయాలని, దీనివలన పేదలకు ఉచితంగా రక్తం అందించే అవకాశం ఉంటుందన్నారు. బ్లడ్ డోనేటర్స్ వివరాలను పొందుపరిచే వాట్సాప్ గ్రూప్ ల వలన ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. డెలివరీ, యాక్సిడెంట్ , తలసేమియా రోగులకు రక్తం ఎక్కువగా అవసరం అవుతుందని, బ్లడ్ స్టోరేజ్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నమని, రాష్ట్రంలో28 ఉన్న బ్లడ్ బ్యాంకులను 56 కు పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

**బ్లడ్ డోనేట్ చేసిన ఎంపీ సంతోష్ కుమార్ :**

గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన బ్లడ్ డోనేషన్ క్యాంపుకు వచ్చిన ఎంపీ సంతోష్ కుమార్ ఈసందర్భంగా తన బ్లడ్ డోనేట్ చేశారు. మంత్రి హరీష్ రావు సంతోష్ కుమార్ ను కలసి అభినందించారు. అలాగే పలువురు దాతలు ఈసందర్భంగా బ్లడ్ డోనేట్ చేశారు.

**నలుగురు ఎమ్మెల్యేలను సన్మానించిన మంత్రి:**

గత కొంతకాలంగా రక్తదానంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, క్యాంపుల ద్వారా పెద్ద మొత్తంలో బ్లడ్ ను సేకరిస్తున్న ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి లతో పాటు ఎన్జీవోలు, పలువురు రక్తదాతలను ఈసందర్భంగా మంత్రి హరీశ్రావు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గత 18 ఏండ్లుగా తన పుట్టిన రోజున రక్తదానం చేయడంతో పాటు ఎన్నో క్యాంపులను పెట్టి 2600 యూనిట్లు, పెద్ది సుదర్శన్ రెడ్డి 7650 యూనిట్లు, మర్రి జనార్ధన్ రెడ్డి 3550 యూనిట్లు, చల్లా ధర్మారెడ్డి 7100 యూనిట్ల రక్తాన్ని సేకరించారని మంత్రి వివరించారు. ఈ నలుగురు ఎమ్మెల్యేలను ఆదర్శంగా తీసుకొని మిగితా ప్రజాప్రతినిధులు బ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని మరింత విస్తృత పర్చాలని కోరారు.

అలాగే ఇప్పటివరకు ఏకంగా 157 సార్లు రక్తదానం చేసిన నటరాజ్ అనే రక్తదాతను మంత్రి సన్మానించారు. రక్తదానం సేవ మాత్రమే కాదు, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలంటూ..అందరూ ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో డీఎమ్ఈ డా.కె.రమేశ్రెడ్డి, రాష్ట్ర వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డా.జే.అజయ్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాసరావు, హెల్త్ ఆండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ శ్వేతా మహంతి, స్టేట్ ఏయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.ప్రీతి మీనా, గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు, పలువురు అధికారులు, సిబ్బంది, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఎన్జీవోలు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

### రాజకీయ ప్రయోజాల కోసమే
## ఈడీ కేసులు

మొదటిపేజీ తరువాయి..

భావజాలాన్ని తిప్పికొట్టి ప్రజా సమస్యలను బయటపెట్టేందుకే నేషనల్ హెరాల్డ్ పత్రికను తిరిగి ప్రారంభించారని చెప్పారు. అయితే ఈ పత్రిక ద్వారా తమ కుట్రలు బయటపడతాయనే భయంతోనే ఈడీతో కేసులు పెట్టించారని రేవంత్ విమర్శించారు. దేశభక్తిని పెంపొందించడానికి నేషనల్ హెరాల్డ్ ను నడిపించారని రేవంత్ చెప్పారు. ఉద్యోగుల జీతాల కోసం 90 కోట్ల పెట్టుబడులు పెట్టారని..లాభాల కోసం నేషనల్ హెరాల్డ్, యంగ్ ఇండియా సంస్థలు పనిచేయవని తెలిపారు. డబ్బులు చేతులు మారలేదు కాబట్టి ఆర్థికనేరం కింద విచారణ చేయడానికి వీల్లేదని ఈడీ గతంలోనే చెప్పిందని..అయితే కాంగ్రెస్ ప్రజలకు దగ్గర అవుతుందనే ఉద్దేశ్యంతో మళ్లీ ఈడీ కేసులు పెట్టి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధిస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. మోడీ, అమిత్ షా రాక్షసంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి ఆరోగ్యం బాగోలేని సమయంలో రాహుల్ ను విచారణ పేరుతో అర్ధరాత్రి వరకు ఈడీ ఆఫీసులోనే ఉంచడం మోడీ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజలు బీజేపీ కుట్రలను గమనిస్తున్నారని.. వచ్చే ఎన్నికల్లో వారే ఆ పార్టీకి తగిన సమాధానం చెప్తారని అన్నారు. దేశ చరిత్రలో ఇంత బరితెగించిన ప్రధానిని ఎప్పుడు చూడలేదని.. దేశం కోసం ప్రాణాలను ఇచ్చిన కుటుంబాలను అవమానిస్తున్నారని అన్నారు. ఇదిలావుంటే బ్యాంకులను లూటీ చేసిన నేతలంతా బిజెపిలోనే ఉన్నారనికాంగ్రెస్ సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, జగ్గారెడ్డిలు ఆరోపించారు. రాహుల్ ఈడీ విచారణపై కాంగ్రెస్ సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సోనియా, రాహుల్ గాంధీలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన ఆస్తుల్లో ఒక్క రూపాయి కూడా తీసుకునే హక్కు ట్రస్టు వాళ్లకు లేదని కాంగ్రెస్ నేతలు అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వరుసగా రెండో రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు.. 'కొన్ని దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన చరిత్ర వాళ్లది. రాహుల్ గాంధీ ఈడీ విచారణ దఅష్యా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం. గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా హత్య చేసేందుకు కుట్ర జరుగుతోంది. దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది. అలాంటి వారు భాజపాలో ఎవరైనా ఉన్నారా? బ్యాంకులను లూటీ చేసిన నేతలంతా బిజెపిలోనే ఉన్నారని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా హత్య చేసే కుట్ర జరుపుతోందని



పేర్కొన్నారు. అందుకే ఈడీ కేసుల ప్రయోగమని తెలిపారు. నెహ్రూ 16, ఇందిరా 6 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపారన్నారు. దేశం కోసం గాంధీల కుటుంబాన్ని త్యాగం చేశారన్నారు. మరి బీజేపీలో దేశం కోసం ఒక్కరైనా త్యాగం చేసినవారు ఉన్నారా..? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ బ్రిటీష్‌కి వత్తాసు పలికిందన్నారు. గాంధీని చంపిన గాడ్సేని బీజేపీ నేత ఒకరు పార్లమెంట్‌లో గొప్పవాడు అంటున్నారన్నారు. బ్యాంకులు లూటీ చేసిన నేతలంతా బీజేపీలో ఉన్నారన్నారు. వారి మీద ఈడీ ఉండదా..? అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి భయం పుట్టినప్పుడల్లా గాంధీ కుటుంబంపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదన్నారు. ఇది ముమ్మాటికీ కక్షసాధింపు చర్య అని వ్యాఖ్యానించారు. ముంబై ఎయిర్పోర్టును ఆదానికి అప్పగించడానికి సీబీఐని ఉపయోగించు కున్నారా? లేదా..? అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకులను బీజేపీ... సీబీఐ, ఈడీతో అణిచివేసే ప్రయత్నం చేస్తోందని పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశంలో పెరుగుతున్నకరోనా కేసులు

న్యూఢిల్లీ,జూన్14: దేశంలో కరోనా రక్కసి మళ్లీ విజృంభిస్తోంది. రోజు రోజుకూ భారీ స్థాయిలో కేసులు నమోదవుతున్నాయి. పాజిటివ్ కేసులతోపాటు యాక్టివ్ కేసులు సంఖ్య కూడా పెరుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే తాజాగా కరోనా మహమ్మారి కేసుల్లో స్వల్ప ఊరట లభించింది. కిందటి రోజుతో పోలిస్తే 2 వేల కేసులు తక్కువ నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో 6,594 మంది కోవిడ్ బారినపడ్డారు. దీంతో మొత్తం కేసులు 4,32,36,695కు చేరాయి. యాక్టిక్ కేసుల సంఖ్య 50,548కు పెరిగింది.



జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఎక్కువ సార్లు రక్తదానం చేసిన కథలపూర్ మండలం ఇప్పపల్లి గ్రామానికి చెందిన గంద్ర విజయ్ రావు (13 సార్లు) వద్దేపల్లి శ్రీధర్ (14 సార్లు) రక్తదాతలను జగిత్యాలకు చెందిన బాలాంబిక ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సన్మానించారు. పాల్గొన్న ఫౌండేషన్ అధ్యక్షుడు మ్యాన సాయి వరుణ్, ప్రధానకార్యదర్శి రాజేష్, సభ్యులు వెంకటేష్ చారి, రాజశేఖర్ లు

## రక్త దాతలకు సన్మానం అభినందనీయం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**మల్యాల జూన్ 06 (ప్రజామంటలు):** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఉమాశంకర్ గార్డెన్ లో బాలాంబిక పౌండేషన్ వారి



ఆధ్వర్యంలో రక్త దాత మల్యాల మండల కేంద్రానికి చెందిన గాజుల మల్లేశం ను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి చేతుల మీదుగా సన్మానం చేసి అవార్డుల ప్రదానం చేశారు. అనంతరం మల్లేశంను అభినందించి, రక్త దాతలు సమాజానికి స్ఫూర్తి అని, యువకులు రక్త దానానికి ముందుకు రావాలని, ఒక ప్రాణం కాపాడవచ్చునని అన్నారు. రక్తం ఇవ్వడం వల్ల కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. రక్త దాతలకు సన్మాన కార్యక్రమం చేయటం అభినందనీయం అని అన్నారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో "ప్రపంచ రక్త దాన దినోత్సవం" సందర్భంగా గతంలో రక్తదాతలను సమన్వయపరిచి (మోటివేషన్) రక్తదాతల ద్వారా రక్తం ఇప్పించినందుకు కోరుట్ల కు చెందిన సామాజికవేత్త, రక్తదాన




సంధానకర్త 'కటుకం గణేష్' ను సన్మానించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ రవి నాయక్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు

## ఎమ్మెల్యే రసమయి సమక్షంలో తెరాసలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**మానకొండూర్ జూన్ 14 (ప్రజామంటలు):** రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ సమక్షంలో



శంకరపట్నం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేశవపట్నం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పిల్లి సమ్మయ్య, గొల్లిపెల్లి జ్యోతి, మెట్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు ఇట్టవేని శివతో పాటు సుమారు 50 మంది గులాబీ గూటికి చేరారు. ఎమ్మెల్యే రసమయి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

## 12వ వార్డులో పట్టణ ప్రగతి

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** నాలుగో విడత పట్టణ ప్రగతిలో 12వ వార్డులో నీటి సమస్య చర్చించగా ఫస్ట్ తారీకు వరకు సమస్య పరిష్కారం అవుతుందని కమిషనర్ హామీ ఇచ్చారు. క్రీడా ప్రాంగణం, ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడిలను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రైల్వే అండర్ పాస్ వద్ద రోడ్డు నిర్మాణం పనులు వచ్చే నెలలో చేస్తామని చైర్మన్ చెప్పారు. ఈ



కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ స్థానిక వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు, మున్సిపల్ కమిషనర్, డిఈ, టిపిఒ, కరెంటు డిపార్ట్ మెంట్, ఏఈ, లైన్ మెన్, వార్డ్ స్పెషలాఫీసర్ రవీందర్, సురేష్, ఆర్ పి బేతి వాణి, జవాన్ తిరుమల, శానిటేషన్ సిబ్బంది అశోక్, భిక్షపతి, లక్ష్మి హాజరు కాగా ఈ కార్యక్రమంలో వార్డ్ టిఆర్ఎస్ అధ్యక్షులు చిదురాల గణేష్, ఆశ వర్కర్ యాదలక్ష్మి, సుధాకర్, శివకుమార్, రమేష్, సత్యనారాయణ, మాచర్ల భాగ్యమ్మ, లావణ్య, చింతకింది సరోజన, వెల్దండి శోభ, మేఘ రాణి తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త వేరు చేసిస్తేనే స్వీకరిస్తాం

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తేసినే స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివ లింగయ్య తెలిపారు. మంగళవారం పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జనగామ మున్సిపాలిటీ పరిధి లోని 11వ వార్డులో కలెక్టర్ పర్యటించి కార్యకలాపాలను స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డులోని భువనేశ్వరి మాత ఆలయం దగ్గర లోని నాగపురి సత్తెమ్మ ఇంటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త సేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త అంతా ఓకే బుట్టలో వేసి ఇస్తున్నామని తెలియజేయగా ఇక ముందు అలా జరగరాదని తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇస్తేనే స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం అదే వార్డులోని క్రీడా ప్రాంగణం కొరకు శుభ్రపరిచిన స్థలాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. తక్షణం మొక్కలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నిధులు మంజూరు అయినప్పుడు ప్రహరి నిర్మించుకోవచ్చు అని క్రీడలకు అనుకూలంగా స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రైవేటు స్థలాలలో పిచ్చి మొక్కలు తొలగించేందుకు యజమానులు నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటూ దానికైనా ఖర్చును రెండింతలుగా సదరు యజమాని నుండి వసూలు చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను వార్డ్ కౌన్సిలర్ ను ఆదేశించారు. పెంబర్తి నుండి చిన్న పెండ్యాల వరకూ రైల్వే ట్రాక్ ఇరువైపులా మూడు లేయర్లు గా పూల మొక్కలు నీడనిచ్చే మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ప్రత్యేక అధికారి గోపాల్ రావు, 11 వార్డు కౌన్సిలర్ పాక రమ, శానిటరీ ఇన్స్పెక్టర్ తిరుమల మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాల పెళ్లిరోజు పాలు, పండ్లు, బ్రెడ్, బుక్స్ పంపిణి





**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, అరుణమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల బుక్స్ పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, ఒబిసి సెల్ జనగామ జిల్లా చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఏసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి మాట్లాడుతూ అపర భగీరథుడు టీ పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ జనగామ నియోజకవర్గాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఒక్క పొన్నాల లక్ష్మయ్యకి మాత్రమే దక్కుతుందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ ప్రాంతంలోనే రిజర్వాయర్లు, మల్లన్న గండి, బొమ్మ కూరు, వెల్దండ, తపాసుపల్లి, చిట్టకోడూరు రిజర్వాయర్ లు, వాటితో పాటే అశ్వారావుపల్లి బొమ్మకూరు రిజర్వాయర్, పెదవారి సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్లతో సాకారం చేశారని అన్నారు. జనగామకు మాతా శిశు దవఖాన, పట్టు పురుగుల పరిశ్రమ, జనగామ లో ఎఫ్.సి.ఐ పాయింట్... జనగామకు పి.జి. సెంటర్.. చేర్యాల లో ముప్పై పడకల ఆసుపత్రి, నాలుగు లైన్ ల రోడ్డు, ప్రభుత్వ పాలిటెక్నిక్, కళాశాల, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల భవనానికి స్థలం,మిని స్టేడియం నిర్మాణానికి రెండు కోట్ల పైచిలుకు నిధులు, పశువుల ఆసుపత్రి నిర్మాణానికి పది లక్షల రూపాయలు, మూడున్నర కోట్ల నిధులతో గుర్జకంట వాగుపై వంతెన నిర్మాణం, చేర్యాల లో సాంఘీక సంక్షేమ కళాశాల నిర్మాణానికి స్థల సేకరణ నిర్మాణానికి కృషి, చేర్యాల లో బస్ డిపో నిర్మాణానికిఎంతో కృషి చేశారని అన్నారు. గత 7 సంవత్స రాల టిఆర్ఎస్ పాలనలో జనగామ, చేర్యాల ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని అన్నారు. ఈ కార్య క్రమంలో జనగామ జిల్లా నాయకులు కట్ట కృష్ణ, బడికె కృష్ణ స్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కర్రే రాజశేఖర్, పట్టూరి శ్రీని వాస్, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ జాఫర్ షరీఫ్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజిద్, జనగామ నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, నామాల రాజు, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్, 14వ వార్డు అధ్యక్షుడు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జయ మల్లేశం, బత్తిని నిఖిల్, లింగాల వెంకట్ రెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, పొన్నాల యువసేన పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, కొండ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌడ మహేష్, బెజడి హరీష్, భిక్షపతి, ఎం.డి. ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల అవసరాలు గుర్తించాలి

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** గ్రామ ప్రజల అవసరాలు గుర్తించి అందుకు అనుగుణంగా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టర్ లింగాల ఘనపూర్ మండల కేంద్రాన్ని సందర్శించి ఎంపీడీవో కార్యాలయంలో పల్లె ప్రగతి కార్యక్రమాలపై సంబం



ధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ విద్యుత్ పోల్స్ తొలగింపు ప్రక్రియ జరుగుతుందని తెలియజేయగా 18వ తేదీ లోపు పూర్తి కావాలన్నారు. హరితహారం యాక్షన్ ప్లాన్ పై సంబంధిత అధికారిని ప్రశ్నించగా సరైన సమాధానం లభించకపోవడంతో నీటిపారుదల అధికారిని ప్రశ్నిస్తూ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ శాఖ అధికారిణి ని వెంటనే యాక్షన్ ప్లాన్ రూపొందించి అందజేయాలని ఆదేశిస్తూ, మండల ప్రత్యేక అధికారికి కూడా సూచించారు. క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లపై ప్రశ్నించగా 28 చేపట్టామని మండల ప్రత్యేక అధికారి వివరించగా మిగిలిన నాలుగు క్రీడా ప్రాంగణాల ఏర్పాటు కు దాతల సహాయం కోరాలని కలెక్టర్ సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద పాఠశాల అభివృద్ధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మైనర్ రిపోర్ట్స్ మాత్రమే చేపట్టడం జరిగిందని విద్యుదీకరణ, సంపు పనులు పూర్తయ్యాయని, డోర్స్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని వివరించారు. వైకుంఠధామం వినియోగంపై వివరణ కోరగా నీటి వసతికై బోర్లు వేయగా నీరు రాకపోవడంతో నీటి సౌకర్యం ఏర్పాటు చేయవలసి ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బయో ఫెన్సింగ్ జరిగిందని ఇంకనూ మరింత జరగాల్సి ఉందన్నారు. ఇంటింటికి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా స్వీకరించేందుకు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయి. గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరువేరుగా స్వీకరించాలని రోడ్లపై వేస్తే రూ. 500 జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గ్రామ అవసరాలను గుర్తించాలని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు ఇప్పటికే నిర్మించుకొని ఉన్నందున కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. అదేవిధంగా బస్టాండ్ గ్రంథాలయం మార్కెట్ ల వంటి కమ్యూనిటీ అవసరాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ జయశ్రీ ఉపేందర్రెడ్డి మండల ప్రత్యేక అధికారి కె.ఆర్. లత, ఎం.పి.డి.ఓ. బి. సీతారాం నాయుడు తాసిల్దార్ సి. అంజయ్య, ఎంపీఓ ఏవి మల్లికార్జున్, ఏఈ ఎలక్ట్రిసిటీ ఆర్. మధు, ఇరిగేషన్ ఏఈ ఏ. రాజశేఖర్ రెడ్డి, ఎఫ్.బి.ఓ షాలిని తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచులు రాష్ట్రానికే ఆదర్శం

**- జడ్పీ చైర్మన్ డా. మారపల్లి సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి జూన్ 14 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళ వారం పల్లె ప్రగతిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శ్రమ దానం చేపట్టారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తాల్లపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్ హాజరయ్యారు.







ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ మంచి ముందు చూపున్న దార్శనికుడు అని కొనియాడారు. సమగ్ర అభివద్ధితో గ్రామాలు సామ్యవాద ఫలాలు పొందుతున్నాయని అన్నారు. భీమదేవరపల్లి మండలం అన్ని రంగాల్లో ముందు ఉంటుందని, మండల సర్పంచులు రాష్ట్రానికే ఆదర్శం అని అన్నారు. వంగరలో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెస్ కోర్టు కారిడార్ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో భాగంగా శ్రమదానం చేపట్టడం అభినందనీయం అని అన్నారు. ప్రెస్ క్లబ్, నివేశన స్థలాల కొరకు ఎమ్మెల్యే సహకారంతో తప్పకుండా కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జడ్పీటిసి వంగ రవి, తహశీల్దార్ పోలం ఉమారాణి, ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, టీయుడబ్ల్యుజే సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, సిడిపిఓ స్వరూప, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపీపీ మాడుగుల ఏడ్రజ, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలో 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి తెరాసా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత.

## నట్టల నివారణ టీకాలను ఎంపిటిసి, ఉపసర్పంచ్

**తిమ్మాపూర్ జూన్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గొర్రెలకు మరియు మేకలలో వచ్చే



నట్టల నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండయ్య, యాదవ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు నరసయ్య యాదవ్, ఏడి డాక్టర్ జయరామ్, డాక్టర్ సురేందర్ రెడ్డి, మరియు యాదవ సోదరులు పాల్గొన్నారు.




కరీంనగర్ 11వ డివిజన్‌లోని కట్టరాంపూర్‌లో 12వ రోజు పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న




## పాటా నాదే.. పని నాదే..

**కూలి పనిచేసి కూలీలను ఆశ్చర్యపరిచిన ఎమ్మెల్యే రసమయి**

**మానకొండూర్ జూన్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ డా.రసమయి బాలకిషన్ జగ్గయ్యపల్లి, వేగురుపల్లి గ్రామాలలో ఈరోజు వేకువ జామున నిర్వహించిన తొలిపొద్దు కార్యక్రమం ముగించుకొని క్యాంపు కార్యాలయానికి బయలుదేరగా మార్గమధ్యలో శ్రీనివాసనగర్ గుట్ట సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను చూసి ఎమ్మెల్యే రసమయి నేరుగా కూలీల వద్దకు చేరుకున్నారు. అవ్వలారా ఏం పని చేస్తున్నారు? కూలీ గిట్టుబాటు అవుతుందా? అంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలుగు పార చేతబట్టి మట్టిని తవ్వుతూ దాదాపు అరగంట పాటు కూలీ పని చేశారు. పనులను చక చకా చేయడంతో కూలీలు ఆశ్చర్యానికి గురై చిత్రంగా చూస్తుండి పోయారు. ఎమ్మెల్యే రసమయి కూలీలతో మాట్లాడుతూ.... నేను సిన్నప్పుడు మా అవ్వతో కలిసి కూలి పనికి పోయినానని, పాటలు పాడినందుకు మీరు నన్ను ఎమ్మెల్యేను చేసిర్రని మీరంతా సల్లంగా బతుకాలే తల్లులారా అంటూ కూలీలకు నమస్కరిస్తూ ఎమ్మెల్యే రసమయి వెళ్లిపోయారు.

## వికలాంగురాలికి గృహ నిర్మాణానికి అనుమతికై ఆర్డీఓకు వినతి

**గుంతకల్లు జూన్ 14 (ప్రజామంటలు):** పట్టణంలోని ఆర్డీవో కార్యక్రమంలో మంగళవారం బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆర్డీవో రవీందర్ కి వికలాంగురాలు పద్మకి గృహ నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పట్టణంలో మోదినాబాద్లోని సర్వే



నంబర్ 256 - డిలో రెవెన్యూ అధికారులు 14 ఏళ్ల క్రితం వికలాం గులు పద్మకు ఇంటి పట్టా మంజూరు చేశారు. ఆమెకు ఆర్థిక స్థోమత లేక తనకు మంజూరు చేసిన స్థలంలో చుట్టూ బండలు నాటుకుంది. ఆ బండలపై పైకప్పు వేసుకోవడానికి దాదాపు లక్ష రూపాయలు అప్పు చేసి షెడ్ వేసుకోవడానికి పనులు చేపట్టగా ఆ స్థలం పక్కనే ఉన్న టీచర్ కళా సుధాకర్ అనే వ్యక్తి అది తమ స్థలమని మున్సిపల్ కమిషనర్ తన మిత్రుడని నువ్వు ఎలా నిర్మాణం చేపడతావని అడ్డుకున్నాడు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కలిసినా సమస్య పరిష్కరించ లేదు. వికలాంగుల పద్మకు రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన స్థలంలో గృహనిర్మాణం చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని సోమవారం కలెక్టర్ ని కోరాము. ఆర్డీవో కి కూడా ఒక అర్జీ ఇవ్వమనీ జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి నాయకులు బండి మురళి, తదితరులు పాల్గొన్నారు. ఆర్డిఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్ చౌదరి నాయకులు బండి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతిగా ఏకగ్రీవ అభ్యర్థిపై చర్చ జరిగేనా!

రాష్ట్రపతి అభ్యర్థి ఎవరన్నది ఇంకా తేలలేదు. విపక్షాల తరఫున ఎవరు ఉంటారో అన్నది కూడా ఇంకా స్పష్టత లేదు. ఇప్పటికే శరద్ పవార్ పేరు బయటకు వచ్చినా ఆయన కూడా పెద్దగా క్లీన్ ఇమేజ్ ఉన్న నేత ఏమీ కాదు. ఇకపోతే విపక్షాలతో బుధవారం ఢిల్లీలో సమావేశమై ఉమ్మడి అభ్యర్థి ఎంపికపై చర్చించేం దుకు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సిద్ధమవుతున్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా జరిగే ఈ భేటీలో ఎవరెవరు పాల్గొంటారన్నది తెలియదు. అలాగే మమతా బెనర్జీ ఏ మేరకు ఇతర పార్టీలను కలుపుకుని పోతారన్నది కూడా తెలియదు. ఉమ్మడి అభ్యర్థి ప్రతిపాదనకూడా రావడం లేదు. తానే ప్రధాని పదవికి అర్హురాలననే ఆమె అహంభావంతో ఉన్నారు. మోడీకి తానే ప్రయత్నామ్నాయం అని ప్రచారం చేసుకుంటు న్నారు. తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా ఇదే ధోరణితో ఉన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయాల గురించి మాట్లాడుతున్న కెసిఆర్ మాత్రం ఈ సమయంలో విపక్షాలను కూడగట్టే ప్రయత్నాలు మాత్రం చేయక పోవడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా కరోనాతో గంగారామ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. దీంతో మమతా బెనర్జీనిర్వహించే భేటీలో కాంగ్రెస్ నుంచి ఎవరైనా పాల్గొంటారా అన్నది చూడాలి. విపక్షాలు కూడా ఓ సమర్థనేతను బరిలోకి దింపితేనే మంచిది.గెలిచినా ఓడినా అభ్యర్థి ప్రజల్లో మంచి పేరున్న వాడుఅయితే కనీసం సానుభూతి అయినా వస్తుంది. దాదాపు 20మంది విపక్ష నేతలకు మమతా బెనర్జీ లేఖలు రాసింది. ఇందులో నేటి సమావేశానికి ఎంతమంది వస్తార్నదికూడా ప్రశ్నే. మోడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కెసిఆర్ కూడా పెద్దగా చొరవచూపడం లేదు. వీలైనంత వరకూ ప్రతిపక్షాలు ఒక ఉమ్మడి అభ్యర్థిని నిలిపే ప్రయత్నం చేయవలసి వుంటుంది. పట్టువిడుపులతో అలాంటి పోటీ అభ్యర్థిని ఎంపిక చేయడానికి అనేక సంప్రదింపులు, కసరత్తు చేయాల్సి ఉంటుంది. రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను, సమైక్యత, సమగ్రత, సార్వభౌ మత్వంను కాపాడే వారే కాకుండా..ప్రజల సమస్యలపై అవగాహన కలిగి అవసరమైతే జోక్యం చేసుకునే సత్తా కలిగిన నేత రాష్ట్రపతిగా వుంటే బాగుంటుంది. వచ్చే ఎన్నికల తర్వాత సర్కారు ఏర్పాటుపై కూడా రాష్ట్రపతి నిర్ణయం కీలకమయ్యే అవకాశం వుండొచ్చు. జులై 18వ తేదీన కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుందని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. దానికి ముందు నుంచే ఈ విషయమై పలు ఊహాగానాలు, వ్యూహాలు సాగుతూ వస్తున్నాయి. కేంద్రంలో మోడీ అధికారం లోకి వచ్చే సమయానికి ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా వుండేవారు. కాంగ్రెస్ వామపక్షాల మద్దతుతో ఎన్నికైనప్పటికీ ఆయన ప్రధాని నరేంద్ర మోడీతోనూ పేచీలు లేకుండా చూసుకున్నారు. మోడీ కూడా తనకు ఆయనపై ప్రత్యేక గౌరవమని చెబుతూ వచ్చారు. మరోసారి కూడా ఆయనను కొనసాగిస్తారనే వరకూ ఈ ఊహలు నడిచాయి. కాని అది జరగదని కూడా అందరికీ తెలుసు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం మరీ ముఖ్యంగా రాష్ట్రపతి ఎంపికలో ప్రధాని పూర్తిగా తమ మనిషినే ఎంచుకుంటారు. భారత రాష్ట్రపతి పదవి నామమాత్రమైనదిగా కనిపించినా ప్రత్యేక పరిస్థితులలో నిర్ణాయకంగా మారుతుంది. కాంగ్రెస్ గుత్తాధిపత్యం వున్నంత వరకూ ఈ విషయం పెద్దగా చర్చజరగలేదు. 1977లో ఎమర్జన్సీ తర్వాత కాంగ్రెసేతర ప్రభుత్వాలు మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడుతున్న కొద్దీ ఈ ప్రాధాన్యత మరింత పెరిగింది. ప్రజలు ఇందిరాగాంధీని ఓడించి జనతా ప్రభుత్వం ఏర్పడేలా చేసిన తర్వాత...మారిన పరిస్థితులలో అంతకుముందు ఓడిన సంజీవరెడ్డి...అందరి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. దేశంలో అలాంటి ఏకగ్రీవ



ఎన్నిక అదొక్కటే. మిగిలిన రాష్ట్రపతులందరూ ఏవో పార్టీల నుంచి ఎవరో ఒక ప్రత్యర్థిని ఎదుర్కొని గెలవాల్సి వచ్చింది. పదవిలో వున్న రాష్ట్రపతి దిగిపోయేలోగా కొత్త వారి ఎన్నిక జరగాలని రాజ్యాంగంలోని 62(1)వ అధికరణం నిర్దేశిస్తున్నది. అత్యున్నత స్థాయిలో ఎట్లాంటి శూన్యత వుండరాదనేది దీని ఉద్దేశం. రాష్ట్రపతి భారత దేశ సమగ్రతకూ సార్వభౌ మత్వానికి ప్రతీక. రాజ్యాంగాధినేత. ఓట్లను బట్టి చూస్తే బిజెపి కూటమికి కేవలం 20 వేల ఓట్లు మాత్రమే తక్కువ పడతాయి. ఇప్పటికే ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, ఎ.పి ముఖ్యమంత్రి జగన్ ప్రధాని మోడీని కలుసుకుని వచ్చారు. వారు బిజెపి చెప్పిన అభ్యర్థికే ఓటు వేస్తారన్న అభిప్రాయం అందరిలో వుంది. గత ఎన్నికల్లో అధికారంలోని టిడిపి, టిఆర్ఎస్, ప్రతిపక్షం లోని వైసిపి బిజెపి కూటమి అభ్యర్థికే ఓటేశాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో కెసిఆర్ తన వ్యూహం మార్చారు. మోడీకి వ్యతిరేకంగా పార్టీని పెట్టాలని నిర్ణయం తీసుకు న్నారు. ఈ క్రమంలో మమతా బెనర్జీ కెసిఆర్‌ను అధిగమించి ఆయనకన్నాముందే తానే విపక్షపార్టీలతో మీటింగ్ ఏర్పాటుచేయడం ద్వారా కెసిఆర్‌ను తక్కువ చేయాలని చూస్తున్నారు. రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను, సమైక్యత, సమగ్రత, సార్వభౌ మత్వంను కాపాడే సమర్థుడు రాష్ట్రపతిగా వుండాలనేది అందరి అభిప్రాయం. ఈ క్రమంలో విపక్షాల అభ్యర్థిగాప్రచారం అవుతున్న శరద్‌పవార్ అందుకు తగిన వ్యక్తిగా గుర్తించలేదం. ప్రస్తుత ఎన్నికల నేపథ్యం లో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ కూడా వివిధ పార్టీల నేతలతో సంప్రదింపులు ప్రారంభించారు. బాధ్యతను మల్లికార్జున ఖర్గేకు అప్పగించారు. ఇదే సందర్భంలో మమతా బెనర్జీకూడా రంగంలోకి దిగడంతో ఆచితూచి నిర్ణయం తీసుకోవడం అనివార్యం కానుంది. ప్రతిపక్షం తరపున శరద్ పవార్ పేరు ఇప్పటి వరకు బయటకు వచ్చింది. ఎన్‌డిఎ పక్షాన రాజ్‌నాథ్ సింగ్, ఆనందీబెన్ పటేల్, ద్రౌపది ముర్ము వంటి పేర్లు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా వున్న వెంకయ్య నాయుడుపైనా కొందరు కావాలని ఊహాగానాలు చేస్తున్నా జాతీయ మీడియాలో ఆపేరు కనిపించడం లేదు. మొత్తంగా ఎక్కడా అభ్యర్థి ఎవరన్నది బటయకు రావడం లేదు. ఈ క్రమంలో విపక్షాలునిలిపే అభ్యర్థికి కూడా గెలుపు అవకాశాలు లేవు. ఉన్నంతలో ఓ మంచి నాయకుడిని, వివాదరహితుడిని అంతాకలసి ఏకగ్రీవంగా ఎన్నుకుంటే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# ఆరోగ్య పురం

సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు వందలమంది బాల బాలికలున్నారు. బదిలీపై వస్తున్న శ్రీలత టీచర్ ను చూడడానికి, తరగతి గదుల నుండి చీమలబారులవలె బయటకు వచ్చి, సంతోషంతో చప్పట్లతో స్వాగతం పలికినారు.

కలుపుగోలుతనంతో, తలలో నాలుకలా వుంటూ, విద్యార్థుల చదువు పట్ల, వారి సమస్యల పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తూ, అతి త్వరలోనే వారి ఆదరాభిమానాలు చూరగొన్నారు శ్రీలత టీచర్.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాలలో నిర్వహించడానికి సమావేశం ఏర్పాటు చేసి, ప్రధానోపాధ్యాయులు వేంకటేశ్వర్లు ఉపాధ్యాయులందరినీ పిలిపించారు. "ఈసారి వినూత్నంగా, ఘనంగా స్వాతంత్ర్యసంబరాలను జరుపుకుందాం". ఎలా చేద్దామో మీ అభిప్రాయాలు తెలుపండి అనగానే, ఉపాధ్యాయులు తమ ఆలోచనలు అభిప్రాయాలు తెలిపినారు. చివరగా పాఠశాలకు కొత్తగా వచ్చిన శ్రీలత టీచర్ గారు మాట్లాడుతూ...

"సార్ మన పాఠశాలలో నాలుగు వందల మంది బాల బాలికలు చదువుకుంటున్నారు. ఒక్కో విద్యార్థితో మూడు మొక్కలు నాటించి, వాటిని బాధ్యతతో పెంచే విధంగా మనం మార్గ దర్శనం చేద్దాం. ఈ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దాడానికి ప్లకార్డులతో ప్రభాత భేరిలో పాల్గొందాము". అని చెప్పగానే ఉపాధ్యాయ బృందామంతా కరతాళ ధ్వనులతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినారు. విద్యార్థులను జట్లుగా విభజించి పన్నెండు వందల మొక్కలను ప్రతి వీధిలో నాటించారు.

"స్వచ్ఛ గ్రామం నిర్మిద్దాం
స్వచ్ఛ భారత్ సాధిద్దాం"
"చెట్లుంటే క్షేమం లేకుంటే క్షామం"
"ఆరోగ్య భారతం అందరికీ అవసరం"

వంటి నినాదాలతో సిరిపురం గ్రామమంతా మారు మ్రోగింది. ఈ వినూత్నమైన ప్రదర్శనకు ఆశ్చర్యపోయిన ప్రజలు, గ్రామ సర్పంచు గారు పాఠశాలలో



జరిగే వేడుకలలో మాట్లాడుతూ ఈ విధంగా అన్నారు.

70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభాతభేరి వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహము మా గ్రామ ప్రజల్లో మాలోను నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ స్ఫూర్తితో మగ్రామంలో ప్రతి ఇంటికి మరుగు దొడ్డి నిర్మించి, ఆరోగ్య పురంగా మార్చుతాం. తరగతి గదిలో పాఠాలు చెప్పడంతో పాటు, సమాజాన్ని, దేశాన్ని ఆదర్శవంతంగా తీర్చగలిగేది ఉపాధ్యాయులే, మలో ఈ చైతన్యమును, స్ఫూర్తిని కలిగించిన శ్రీలత టీచర్ గారికి ప్రత్యేకమైన అభినందనలు", అంటూ గ్రామ సర్పంచ్ రాజశేఖరం గారు ప్రశంసల జల్లు కురిపించగానే, చప్పట్ల వర్షంతో సభా ప్రాంగణమంతా తడిసిపోయింది. నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వం ప్రదానం చేసే ప్రతీ పురస్కారం సిరిపురం గ్రామం సాధించి దేశంలోనే ప్రప్రథమ ఆదర్శ గ్రామంగా నిలిచింది.

అంతలోనే సిరిపురం గ్రామమంతా కన్నీటి సంద్రంలో మునిగి పోయింది. టీచర్ బదిలీ వార్త గ్రామ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. గౌరవంగా ఎడ్ల బండిలో శ్రీలత టీచర్ గారిని కూర్చో బెట్టి రామాపురం పాఠశాల వరకు వెళ్లి భారంగా వీడ్కోలు పలికినారు.

గుండ్లరాజు, సిద్దిపేట.
9885257050.

# రెండోరోజూ ఈడీ విచారణకు రాహుల్

ఎఐసిసి కార్యాలయం వద్ద భారీగా కాంగ్రెస్ శ్రేణులు
పోలీసులుతో వాగ్వాదానికి దిగిన కార్యకర్తలు
పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
ప్రధాన ప్రాంతాల్లో భారీగా పోలీసుల మోహరింపు

న్యూఢిల్లీ,జూన్14 : నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ విచారణ రెండోరోజూ కొనసాగుతోంది. రెండోరోజు ఈడీ అధికారులు రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ముందుగా ప్రియాంకతో కలసి ఎఐసిసి ఆఫీస్ కు వచ్చిన రాహుల్... ఆ తర్వాత ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ రాహుల్ వెంట ఉన్నారు. సీపీఆర్ఎఫ్ ఎస్కార్ట్ సెక్యూరిటీతో ఈడీ కార్యాలయానికి రాహుల్ గాంధీ వెళ్లారు . దీంతో ఏఐసీసీ ప్రధాన కార్యాలయం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. ముఖ్య నేతలనే ఏఐసీసీ కార్యాలయంలోకి పోలీసులు అనుమతించారు. ఇతర కాంగ్రెస్ నేతలు పార్టీ కార్యాలయానికి వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. దీంతో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ కార్యాలయంలోకి వెళ్లలేకపోయారు. పార్టీ కార్యాలయానికి ఎవరి వాహనాల్లో వారు వెళ్తున్నామని కాంగ్రెస్ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. మాన్ సింగ్ రోడ్ సర్కిల్ పై కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టేరు. కాంగ్రెస్ కార్యకర్తలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. ఆందోళన చేస్తున్న కొందరు కాంగ్రెస్ ఎంపీలను నిర్బంధించారు ఢిల్లీ పోలీసులు. ఈడీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నేతలు హరీశ్ రావత్, రణ్ దీప్ సింగ్ సూర్జేవాలాను అదుపులోకి తీసుకున్నారు. ఘర్షణకు దిగిన కొందరు కార్యకర్తలను పోలీసులు ఈడ్చుకెళ్లారు. దేశవ్యాప్తంగా సోమవారం నుంచి కాంగ్రెస్ నిరసనలు కొనసాగుతున్నాయి. రాహుల్ ఈడీ విచారణ దృష్ట్యా ఢిల్లీలోని లుటియన్స్ ప్రాంతంలో ట్రాఫిక్ జాం జరగకుండా పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెంట్రల్ ఢిల్లీ ప్రాంతంలో ఆంక్షలు విధించారు. అక్బర్ రోడ్, జన్ పథ్ రోడ్, అబ్దుల్ కలాం మార్గ్, పృథ్వీరాజ్ రోడ్, మోతీలాల్ నెహ్రూ మార్గ్, సునేహ్రీ బాగ్ మార్గాలను పోలీసులు మూసేశారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయ పరిసరాలు, ఈడీ ఆఫీస్ పరిసరాల్లో సెక్షన్ 144 విధించారు. అయినా మంగళవారం కూడా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు చేపట్టడతారని.. ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ ఏఐసీసీ కార్యాలయం దగ్గరికి.. కాంగ్రెస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. ముందుగా సోదరి ప్రియాంక గాంధీతో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు నేతలు రాహుల్‌కు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో బాహాబాహీకి దిగారు. ఆందోళన చేస్తున్న కొంతమంది కాంగ్రెస్ ఎంపీలను దిల్లీ పోలీసులు నిర్బంధించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సుర్జేవాలాను సైతం అదుపులోకి తీసుకున్నారు. రాహుల్ గాంధీని ఈడీ ప్రశ్నిస్తున్న నేపథ్యంలో మంగళవారం కూడా ఆందోళన కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నిర్ణయించింది. దీంతో పోలీసులు సైతం ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.



# ఆధునిక కవిత్వ మార్పులకు ఆద్యుడు శ్రీశ్రీ

జూన్ 15,, మహాకవి శ్రీశ్రీ వర్ధంతి

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 %--% జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిదనొక్కటి ఆహుతిచ్చానని గర్జించిన.. విప్లవ కవి.. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన మహాకవి. తెలుగు పాటకు కావ్య గౌరవం కల్పించిన మహాకవి. తెలుగు పాటకు తొలిసారి జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన మహనీయుడు.

శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసించినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్య నారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ వుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.

1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎన్ కాలేజీలో డిమాన్ స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లో, మిలిటరీలో, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహా ప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహా ప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది.

1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహ మాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరఫున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు.



అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. 1952 లో ప్రారంభమైన ఆయన సినీ గేయ ప్రస్థానం 1982 వరకు నిరాటంకంగా కొనసాగింది. దాదాపు 50 చిత్రాల వరకు సినీ సాహిత్యాన్ని అందించారు.

తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను ఆయన రచించారు. అల్లూరి సీతా రామరాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు. తెలుగులో ఆహుతి డబ్బింగ్ సినిమా మాటలు పాటలు రాశారు. బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించు కున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి) హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు.

ప్రాసకూ, శ్లేషకు శ్రీశ్రీ పెట్టింది పేరు. అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. "వ్యక్తికి బహువచనం శక్తి" అనేది అతను సృజించిన మహత్తర వాక్యమే! తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన ఆంధ్రులందరికీ చిరస్మరణీయుడు. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. కదిలేదీ, కదిలించేదీ, పెనునిద్దర వదిలించేదీ, పరిపూర్ణపు బతుకిచ్చేదీ, కావాలోయి నవకవనానికి', అని ఎలుగెత్తి అభ్యుదయ కవిత్వపు నిజలక్షణాలన్నీ నిర్వచించాడు శ్రీ శ్రీ. కవిత్వాన్ని పాత పరిధులని దాటించి, కొత్త పరిధుల్లోకి దూకించాడు. గణబద్ధ ఛందస్సులకి స్వస్తి చెప్పి, అతి ప్రాచీనమయిన మాత్రాబద్ధ ఛందస్సులకి నూతన యవ్వనం ప్రసాదించాడు అనువదించినా, అనుసరించినా తనవైన శైలీ, గొంతూ ద్వారా శ్రీశ్రీ మహాకవిగా పరిణతి చెందాడు. అందుకు పాశ్చాత్య ఆధునిక రచయితల ప్రభావం ఎంతో దోహదం చేసింది. కమ్యూనిజం, సోషలిజం, సమానత్వం, సమసమాజ నిర్మాణం వంటివి శ్రీశ్రీ గారి ప్రధాన కవితా వస్తువులు.

తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పుట్టిన రోజును రక్తదానంతో జరుపుకోండి

ప్రజాప్రతినిధులకు మంత్రి హరీష్ రావు పిలుపు

హైదరాబాద్,జూన్14: రక్తదానంలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని మంత్రి హరీష్ రావు పిలుపునిచ్చారు. నేతల పుట్టిన రోజున బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. రక్త దానం చేసినా వ్యక్తులు బలహీనంకారని..దానం చేసిన రక్తాన్ని 24 నుంచి 48 గంటల్లోనే తిరిగి శరీరం ఉత్పత్తి చేస్తుందని వివరించారు. విరివిగా రక్తదానం చేసిన వారిని గుర్తించి సన్మానం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరల్డ్ బ్లడ్ డోనేషన్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డిలు రక్తదానంలో కీలక పాత్ర పోషిస్తున్నారని..వారి పుట్టిన రోజుల నాడు పెద్ద ఎత్తున బ్లడ్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఏటా 4 లక్షల యూనిట్ల రక్తం అవసరమైతే 3 లక్షల 7 వేల యూనిట్ల రక్తం మాత్రమే సేకరించగలుగుతున్నామని హరీష్ రావు తెలిపారు. తల్లి రక్తాన్ని ధారపోసి మనకు జన్మనిస్తే..మనం రక్తాన్ని ఇచ్చి మరొకరికి పునర్జన్మను ఇవ్వొచ్చన్నారు. వీలైనంత వరకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులకు రక్తం ఇవ్వాలన్న మంత్రి ఒక మనిషి 168 సార్లు రక్త దానం చేయవచ్చని తెలిపారు. కేసీఆర్ పుట్టిన రోజున తానే స్వయంగా రక్తదానం చేసినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్లడ్ సేపరేటర్లను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కొన్ని చోట్ల రక్తాన్ని నిరుపయోగంగా ఉంచుతునట్లు తెలుస్తోందని..రక్తం వృధా కాకుండా సద్వినియోగం అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



# వచన కవిత్వానికి దొరికిన గొప్ప ఆణిముత్యం శ్రీ శ్రీ

మహాకవి శ్రీశ్రీ ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని సాహితీ వినీలాకాశంలో ఎంతో అందంగా విరబూయించిన ఈ ఏటి మేటి యుగకర్త. 'మానవుడే సందేశం మనుష్యుడే నా సంగీతం' అని ఎలుగెత్తి చాటి తెలుగు సాహిత్యపు దశ దిశను మార్చిన సాహితీ విశ్వంభరుడు. తెలుగు సాహిత్యాన్ని ఖండించి, దీవించి, ఊగించి, శాసించి, రక్షించిన సాహితీ మాత ముద్దుబిడ్డ. ఇంకా కర్షక స్వేదాన్ని సిరా చుక్కలతో కలిపి అగ్గి రాజేసిన యుగకర్త. మహాప్రస్థాన యోధుడు, ధీరుడు, సాహితీ స్రష్ట. తరతరాలుగా తెలుగు వారిలో చైతన్య కాంతులు నింపిన స్ఫూర్తి మంతుడు. వచన కవితా లోకానికి దొరికిన గొప్ప ఆణిముత్యం. 1910 ఏప్రిల్, 30న విశాఖపట్నంలో పూడిపెద్ది వెంకటరమణయ్య అప్పలకొండ పుణ్య దంపతుల ఇంట వరాల పుత్రునిగా జన్మించారు. ఈయన్ని శ్రీరంగం సూర్యనారాయణగారు దత్తత తీసుకోవడం వలన ఈయన ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. అప్పటి నుండి శ్రీరంగం శ్రీనివాసరావుగా పిలువబడుతున్నారు.

శ్రీశ్రీ చిన్నతనం నుండి చదువులో ఎంతో చురుగ్గా ఉండేవారు. ప్రాథమిక విద్య విశాఖపట్నంలో పూర్తిచేశారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో బి.ఎ. విజయవంతంగా పూర్తి చేశారు. ఈయన మొదట విశాఖ కాలేజీలో డిమాన్ స్ట్రేటరుగా ఉద్యోగం చేశారు. ఆ తర్వాత మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా, ఇంకా వివిధ ఉద్యోగాలు చేసారు. శ్రీశ్రీ అతి చిన్న వయసులోనే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించి సాహితీ మాత ముద్దుబిడ్డగా భాసిల్లుతూ వచ్చారు. ఆయన తన కంటికి ఏది కనిపిస్తే అది కాగితంపై రాసి భద్రపరుచుకొనేవారు.

18 ఏళ్ళ వయసులోనే "ప్రభవ" అనే మొదటి కవితా సంపుటిని ప్రచురించారు. దీనిని సాంప్రదాయ పద్ధతిలోనే రాసారు. కాలానుగుణంగా వాడుక భాషలో రచనలు చేయడం మొదలుపెట్టారు. ఆయన తన పని తాను చేసుకుంటూ ఉన్నా తన మదిలో ఏదో సంఘర్షణకు లోనయ్యేవారు. తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలను చూసి చలించిపోయారు. తన ఆవేశానికి అక్షరరూపం ఇచ్చి తన ఆక్రోశాన్ని కవిత్వ రూపంలో వ్యక్త పరిచేవారు. ఈ సంఘర్షణ నుంచి వచ్చినవే ఆణిముత్యాల్లాంటి కవితా సంపుటాలు. 'నైలునది నాగరికతలో సామాన్యుడి జీవన మెట్టిది, తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు' అంటూ శ్రీశ్రీ అక్షరీకరించిన సామాన్య వాక్యాలు సత్యాన్వేషణలో భాగం కనుక గొప్ప మాటలే అవుతాయి.

అల్ప అక్షరాలలో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. కష్టజీవులకు ఇరువైపులా ఉన్నవాడు శ్రీశ్రీ. అక్షరాలు ఆవేశం నేర్పిన వాడు శ్రీ శ్రీ. శ్రీ శ్రీ అంటారు "1930 దాకా తెలుగు సాహిత్యం నన్ను నడిపించింది, ఆ తర్వాత నుంచి దానిని నేను నడిపిస్తున్నాను" అన్నారు. అంటే ఈ శతాబ్దం నాది అని ఎంతో సాధికారికంగా చెప్పారు. అలాగే ఆధునిక చిత్రకళకు పికాసో ఎలానో, ఆధునిక తెలుగు సాహిత్యానికి శ్రీశ్రీ అలాంటివారు. పదేళ్ళు పేదరికంతో చాలా కష్టాలు చవిచూశారు. ఆ సమయంలో రాసిన కవితలు తెలుగు పద కవితా మార్గాన్ని మార్చాయి అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ప్రతి అక్షరంలో ఆయన అనుభవమే కనిపిస్తుంది.

ఈయన 1930-40 దశాబ్దకాలంలో మహాప్రస్థాన గీతాలు రాశారు. "జగన్నాథ రథచక్రాలు, గర్జించు రష్యా.." లాంటి కవిత్వాలన్నింటినీ కలిపి 1950 లో "మహాప్రస్థానం" అనే కవితా సంకలనం రచించారు. ఈ కవితా సంపుటి వెలువడ్డ తర్వాత సాహితీ ప్రస్థానానికి ఒక దిక్సూచిగా వెలుగొందింది. ఆధునిక తెలుగు సాహిత్యానికి మహాప్రస్థానానికి ముందు తరువాత అని విభజించవచ్చు అని చెప్పడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. ఇది ఒక అభ్యుదయ కవితా సంపుటి. దీనిలో మొత్తం నలభై కవితలున్నాయి. ఇందులో శ్రీ శ్రీ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరుస్తూ నూతనోత్సాహం కలిగిస్తూ అద్భుతమైన కవితా గీతికలు రాశారు. ఇది తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక మార్గదర్శి. ఈ రచన శ్రీశ్రీని మహాకవిగా మార్చింది. 'మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచిందీ పదండి ముందుకు, పదండి తోసుకు పోదాం, పోదాం పైపైకి, నేను సైతం విశ్వ శృష్టికి అశ్రువొక్కటి ధారపోసాను". :రొట్టె ముక్క, అరటి తొక్క, బల్ల చెక్క నీవైపే చూస్తున్నాయి..." ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మహాప్రస్థానంలో అన్ని ఆణిముత్యాలే. మహా ప్రస్థానం తరువాత 'మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి' కవితా సంకలనాలను, 'చరమరాత్రి' అనే కథల సంపుటిని, 'రేడియో నాటకాలు' అద్భుతంగా రాశారు. మరో ప్రస్థానంలో సైంటిస్ట్ కావాలంటే ఆర్టిస్టువి కావాలంటే పచ్చగా బతకాలంటే ఎర్రగా ఎదగాలని రాశారు.

విప్లవ రచయితగా ఎంతమందిని కదిలించారో, సినీగేయ రచయితగా కూడా అంతమందిని అలరించారు. అప్పటివరకు




సామాజిక అంశాలను వివరిస్తూ రాసిన అంశాలు నవరసాలు నింపే పాటగా మారాయి. తెలుగు సినిమా పాటల మీద చెరిగిపోని శ్రీశ్రీ సంతకం. సాహితీ పూతోట నుంచి సినీవినీలాకాశంలో కూడా అద్భుతాలను సృష్టించారు. 'డాక్టర్ చక్రవర్తి' సినిమాలోని మనసున మనసై గీతంలో మనిషికి తోడు ఉంటే అదే స్వర్గం అంటారు. పేరుకు ప్రేమ పాటే అయినా ఇది మనిషి మనసుని సైతం తట్టిలేపిన గీతం. అలాగే శ్రమైక జీవన సౌందర్యం గురించి శ్రీశ్రీ చాలా అద్భుతంగా వర్ణించారు. అందుకే శ్రమజీవుల కష్టాలే కాదు వారి భావావేశాల్ని ఒడిసిపట్టారాయన. "వెలుగునీడలు" సినిమాలో 'ఓ రంగయో పూల రంగయో' పాట ఇలాంటిదే. అలాగే 'పల్లెటూరు' సినిమాలో 'ప్రతిజ్ఞ' కవితను తెరకెక్కించారు. కార్మికుడి కష్టానికి ఏ షరాబు ఖరీదు కట్టలేడు అంటూ సాగే ఈ గీతం నవశకానికి మార్గదర్శకం. శ్రీశ్రీ కలం నుండి జాలువారిన 'బాటసారి' కవిత 'ఆకలి రాజ్యం' సినిమాగా వెండి తెరపై అద్భుతాలు సృష్టించింది. 'అల్లూరి సీతారామరాజు' సినిమాలో 'తెలుగువీర లేవరా గీతం' వింటుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. జాతీయ అవార్డు సైతం ఈ పాట సొంతం చేసుకుంది. ఇలా ఎన్నో అద్భుతమైన పాటలను రాసి సినీ కళామతల్లి పాదాలకి అంకితమిచ్చారు.

ఈయన ఒక గొప్ప కవి మాత్రమే కాదు అంతకు మించిన ఉద్యమకారుడు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం చేశారు. తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో వావిలాల గోపాలకృష్ణయ్య గారితో కలిసి సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శనలు చేశారు. వీరి సాహిత్య తపస్సుకు గుర్తింపుగా 'ఖడ్గసృష్టి' కావ్యానికి 1966లో 'సోవియట్ భూమి నెహ్రూ అవార్డు' 1973లో 'కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు' 1979లో 'శ్రీ రాజా లక్ష్మి ఫౌండేషన్ వారి మొదటి అవార్డు' అందుకున్నారు. 1955లో శ్రీశ్రీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా 1970లో విప్లవ రచయితల సంఘం అధ్యక్షులుగా పనిచేసి ఆ సంస్థ అభివృద్ధికి కృషి చేశారు.

శ్రీశ్రీ బహుముఖప్రజ్ఞాశాలిగా ఎన్నో అద్భుతాలు సృష్టించి తనను తాను రచయితగా నిరూపించుకోవడమే కాదు, ఎంతో మంది యువ కవులను రచయితలను వెన్నుతట్టి ప్రోత్సహించి వారి రచనలని కూడా సాహితీ పూతోటలో అందంగా విరబూయించారు. ఇలా సమాజానికి, కవితా లోకానికి మార్గదర్శిగా మారిన శ్రీశ్రీ 1983 జూన్ 15న భువి నుండి దివికేగారు. శ్రీశ్రీ కాలంలో కన్నా ఇప్పుడు ప్రపంచీకరణ, పెరిగి పోయిన రైతుల, చేనేత కార్మికులు ఆకలి చావులు, నిరుద్యోగం, అవినీతి, దోపిడీలు పెరిగిపోయి దేశదేశాలను కబళిస్తున్న నేటి కాలంలో యువకులు యువ రచయితలు శ్రీశ్రీని, ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-పింగళి భాగ్యలక్ష్మి, గుంటూరు
కాలమిస్టు రచయిత్రి(ఫ్రీలాన్స్ జర్నలిస్టు)
9704725609

## విద్యార్థుల సంఖ్యా నిష్పత్తి మేరకు టీచర్ పోస్టులు ఉండాలి

### రేషనలైజేషన్ విధానమే పరిష్కార మార్గం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

సిరిసిల్ల జూన్ 14 (ప్రజా మంటలు) : పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మేరకు టీచర్ పోస్టులు ఉండాలని??టీచర్ పోస్టుల హెచ్చు తగ్గుల సమస్యకు రేషనలైజేషన్ విధానమే పరిష్కార మార్గం అని??అందుకు ప్రజా



ప్రతినిధులు??ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ప్రైమరీ??హై స్కూల్స్ ను వినోద్ కుమార్ తనిఖీ చేశారు. మన ఊరు - మనబడి కార్యక్రమంలో భాగంగా నర్సింగాపూర్ గ్రామంలోని పాఠశాలలలో విద్యార్థులతో ముచ్చటించారు.
ఆ గ్రామంలోని పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య ఎంత..????బోధిస్తున్న టీచర్ల సంఖ్య ఎంత..??అనే విషయంపై వినోద్ కుమార్ ఆరా తీయగా ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. విద్యార్థుల నిష్పత్తి సంఖ్య కన్నా??ఉపాధ్యాయుల నిష్పత్తి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఇలాంటి పరిస్థితి దాదాపుగా అనేక పాఠశాలల్లో నెలకొన్నట్లుగా విషయం వినోద్ కుమార్ కు అర్థమైంది. నర్సింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు తక్కువ సంఖ్యలో ఉండటం??హై స్కూల్ లో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉండటం వినోద్ కుమార్ దృష్టికి వచ్చింది. వెంటనే రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ దేవసేనకు ఫోన్ చేసిన వినోద్ కుమార్... ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని??అందుకు రేషనలైజేషన్ విధానాన్ని సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని వినోద్ కుమార్ సూచించారు. పాఠశాలల్లో రేషనలైజేషన్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రజా ప్రతినిధులు??ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని??అప్పుడే విద్యార్థుల సంఖ్య నిష్పత్తి మేరకు ఉపాధ్యాయుల సంఖ్య నిష్పత్తి పోస్టింగ్స్ కు అవకాశం ఉంటుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.
ఈ పర్యటనలో భాగంగా సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మీడియం విద్యా బోధన జరుగుతున్న తీరును డీఇఓ రాధా కిషన్??జిల్లా పరిషత్ సీఈవో గౌతమ్ రెడ్డి లతో కలిసి వినోద్ కుమార్ విశ్లేషించారు.

## ధర్మపురి సంగీత సౌరభం ?రావులపెల్లి కుశల్

ధర్మపురి జూన్ 14 (ప్రజా మంట్ల) : ధర్మపురి పట్టణానికి చెందిన రావుల వెంకటరమణ %--% జ్యోతి దంపతుల సంతానం రావుల కుశాల్ ఈటివి నిర్వహించిన 19వ విడత "పాడుతాతీయగా" పోటీలలో మొదటి రన్నర్ అప్ గా నిలిచి ధర్మపురి ఖ్యాతిని నిలబెట్టాడు. ఇంజనీరింగ్ చదువుతున్న కుశాల్,



స్వంత ఆసక్తితో, గురువులు లేకుండా, స్వీయ ప్రతిభతో ఈ పోటీలలో గెలుపొందడం విశేషం. ఈటీవీ గత 20యేళ్లుగా నిర్వహిస్తున్న పాడుతాతీయగా పాటల పోటీలలో ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గతించిన తరువాత స్రవంతి మొదటి సంచికలో,14-18 మధ్య వయసుగల్, దాదాపు 3793 మంది గాయని గాయకులు పోటీపడగా, వీరి నుండి, మొదటి విడతలో 45 మందిని ఎంపిక చేశారు. ఆనాడులో నుండి మళ్ళీ వడబోసి 16 మందిని ఎంపిక చేశారు. అందులో కుశాల్ ఒకరు. ఆ తరువాత 45 మందితో, బాలు కొడుకు చరణ్ నిర్వహణలో జరిగిన పోటీలలో ఫైనల్ వరకు వచ్చిన నలుగురిలో ఒకడుగా నిలిచి, ప్రముఖ సంగీత దర్శకుడు ఏం ఏం కీరవాణి ముఖ్యఅతిథిగా, గేయ రచయిత చంద్రబోస్, గాయకులుప్రశాంత్, సునీతలు న్యాయనిర్ణేతలుగా ఉండగా జరిగిన పోటీలో కుశాల్ రెండవస్థానం పొంది రూ.3 లక్షల బహుమతి గెలుచుకొన్నారు.

# రసవత్తరంగా రాష్ట్రపతి ఎన్నికలు

### నేటి మమత భేటీకి హాజరు కానున్న కాంగ్రెస్, లెఫ్ట్

### మమత ఏకపక్ష నిర్ణయాలపై సీతారం ఏచూరి అసహనం

### పవార్‌తో విడివిడిగా చర్చించిన లెఫ్ట్ నేతలు, మమతా బెనర్జీ



న్యూఢిల్లీ,జూన్14:రాష్ట్రపతి ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. బుధవారం బంగాల్ సీఎం మమతా బెనర్జీ నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు నిర్ణయించాయి. ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌ను రాష్ట్రపతి ఉమ్మడి అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు ప్రతిపక్షాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే పవార్ మాత్రం ఒప్పుకోవట్లేదు. మమత ఆధ్వర్యంలో జరిగే భాజపాయేతర పార్టీల సమావేశంలో ఉమ్మడి అభ్యర్థిగా నిలబడేందుకు కొత్త పేరును తెరపైకి తేస్తారా అన్నది బుధవారం నాటి సమావేశంలో చర్చకురానుంది. రాష్ట్రపతి ఎన్నికలు రాజకీయ హీట్‌ను పెంచేశాయి. భాజపాను ఢీకొట్టేందుకు ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయి. నిన్నటి వరకు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్న విపక్షాలు.. మంగళవారం స్వరాన్ని కాస్త మారినట్లు కనిపిస్తోంది. బుధవారం బంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలో జరగనున్న సమావేశానికి కాంగ్రెస్ మిత్రపక్షాలు సహా ఇతర విపక్షాలు కూడా హాజరయ్యేందుకు సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి అభ్యర్థిగా ఎన్సీపీ అధినేత శరద్ పవార్ రంగంలోకి దించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఃరాష్ట్రపతి ఉమ్మడి అభ్యర్థి కోసం.. భాజపాయేతర పార్టీలతో వేదికను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రతిపక్షాలకు లేఖ రాశారు. అది జరిగిన కొద్ది సేపటికే బంగాల్? సీఎం మమతా బెనర్జీ సైతం.. ఈ నెల 15న నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని విపక్ష నేతలకు లేఖ రాసింది. దీంతో లెఫ్ట్ పార్టీలతో పాటు కాంగ్రెస్ మిత్ర పక్షాలు తృణమూల్ అధినేత్రి చర్యను తప్పు పట్టారు. ఏకపక్ష నిర్ణయం అంటూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. దీదీ వ్యవహారం.. భాజపాకు లాభం కలిగించే విధంగా ఉందంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. మమత సమావేశానికి హాజరు కాబోము అంటూ తేల్చి చెప్పారు.అయితే మంగళవారం విపక్షాలు కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తోంది. ప్రతిపక్షాల్లో చీలిక వస్తే.. అధికార పార్టీకి లాభం జరుగుతుందనే ఉద్దేశంతో.. ఆయా పార్టీలు పునరాలోచనలో పడినట్లు సమాచారం. అందుకే మమత సమావేశానికి ప్రతినిధులను పంపాలని భావిస్తున్నాయి కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు. అయితే అగ్రనేతలు కాకుండా.. ఎంపీ స్థాయిలో ఉన్న నేతలను పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి కీలక నేతలు మల్లికార్జున ఖర్గే, జైరామ్ రమేశ్, రణ్‌దీప్ సుర్జేవాలా.. మమతా బెనర్జీ నిర్వహించే సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెప్పారు. సీపీఎం, సీపీఐ నుంచి కూడా.. పార్టీ అగ్ర నేతలు సీతారాం ఏచూరి, డి.రాజా కాకుండా ఎంపీలు వెళ్లనున్నారు. సీపీఎం నుంచి రాజ్యసభలో పార్టీ నాయకుడిగా ఉన్న కరీం హాజరయ్యే అవకాశం ఉంది.అదే విధంగా మమత లేఖకు సీపీఎం అగ్రనేత ఏచూరి ప్రత్యుత్తరం కూడా రాశారు. మమత ఏకపక్ష నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు మందస్తు సమాచారం, సంప్రదింపులు ఉంటే బాగుంటుందని ఆ లేఖలో అభిప్రాయపడ్డారు. ఈ సమావేశం కోసం.. ఇప్పటికే మమతా బెనర్జీ దిల్లీకి చేరుకోగా.. ఎన్సీపీ అధినేత కూడా హస్తినకు వచ్చారు. మమతా బెనర్జీ.. దిల్లీ చేరుకున్న తర్వాత నేరుగా పవార్? ఇంటికి వెళ్లి చర్చించారు. రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు ఒప్పించేందుకు దీదీ ప్రయత్నించినట్లు తెలుస్తోంది.అయితే దీదీ కలవడానికి ముందు.. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జనరల్ సెక్రటరీ రాజా కూడా శరద్ పవార్‌ను కలిశారు. వారు పవార్‌ను ఒప్పించేందుకు శతవిధాలా ప్రయత్నించారు. అయితే ఏచూరి, రాజా ప్రయత్నాలు ఫలించలేదు. రాష్ట్రపతి ఎన్నికకు ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా నిలబడేందుకు పవార్ నిరాకరించినట్లు, ఇతర నేతల పేర్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎయిర్ ఇండియాకు 10 లక్షలు జరిమానా

### టికెట్లు ఉన్నా బోర్డింగ్ నిరాకరించినందుకు చర్యలు

న్యూఢిల్లీ,జూన్14: ఎయిర్ ఇండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ రూ.10లక్షల జరిమానా విధించింది. చెల్లుబాటయ్యే టికెట్లున్న ప్రయాణికులకు బోర్డింగ్ నిరాకరించినందుకు చర్యలు చేపట్టింది. అంతేకాకుండా సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. లేకుంటే చర్యలు తప్పవని డీజీసీఏ పేర్కొంది. చెల్లుబాటు అయ్యే టికెట్లు ఉన్న ప్రయాణికులు సమయానికి హాజరైనప్పటికీ విమానయాన సంస్థలు బోర్డింగ్‌ను తిరస్కరించినట్లు పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీలో వరుస తనిఖీలు నిర్వహించింది. ఎక్కడా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని తేలింది. ఎయిర్ ఇండియా సంస్థ రెగ్యులేషన్స్‌ను అనుసరించడం లేదని వివరించింది. అందుకే ఆ సంస్థకు షోకాజ్ నోటీసు పంపామని ఆఉఅం పేర్కొంది. చెల్లుబాటయ్యే టికెట్లున్న ప్యాసింజర్లను బోర్డింగ్‌కు అనుమతించని సందర్భంలో ఆ ప్రయాణికులకు గంటలోపే మరో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డీజీసీఏ నిబంధనలను గుర్తు చేసింది. గంటలోపే ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని ఏర్పాటు చేస్తే అలాంటి సందర్భంలో ప్రయాణికులకు పరిహారం అందించాల్సిన అవసరం ఉండదని తెలిపింది. ఒకవేళ ఆ ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమాన సౌకర్యం ఏర్పాటు చేయడానికి 24 గంటల్లోపు సమయం పడితే.. ప్రయాణికులకు రూ.10వేల పరిహారం చెల్లించాల్సి ఉంటుందని చెప్పింది. 24 గంటలు దాటితే ప్రయాణికులకు రూ. 20 వేల నష్టపరిహారం అందించాలని చెప్పింది.

## వాసాలమర్రి పునర్నిర్మాణానికి సహకరించాలి: ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి,జూన్14: వాసాలమర్రి గ్రామ పునర్నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుకుందామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రిలో మంగళవారం గ్రామ పునర్నిర్మాణంలో భాగంగా.. అధికారులు ఆర్కిటెక్చర్లు రూపొందించిన గ్రామ డ్రాఫ్ట్ లేఅవుట్‌ను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఐదుగురు దళిత బంధు లబ్దిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. గ్రామంలో శిథిలావస్థలో ఉన్న 340 పెంకుటిళ్లు, మట్టిగోడలు రేకుల ఇళ్లను కూల్చివేసి వాటి స్థానంలో ఒక్కో కుటుంబానికి 200 గజాల స్థలంలో నూతన గృహాలను నిర్మించి ఇవ్వనున్నట్లు తెలిపారు. దళిత బందు లబ్దిదారులు తమకు మంజూరైన యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ రైతు విధానాలు

### అంతటా అమలు చేస్తే హరిత విప్లవం సాధ్యమే

### బిజెపికి ఈ విధానాలు అర్థం కావడం లేదు: జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట,జూన్14 :తెలంగాణలో సిఎం కెసిఆర్ అనుసరిస్తున్న రైతు విధానాలను భారతదేశ వ్యాప్తంగా అమలు చేస్తే దేశంలో హరితవిప్లవం సాధించవచ్చని మంత్రి జగదీశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని



అన్నారు. ఇవన్నీ సాకారం చేసుకునే దిశగా తెలంగాణ ఒక్కో అడుగు వేస్తున్నదని, వేసిన అడుగు విజయవంగా సాగుతున్నదని అన్నారు. రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ రంగంలో ఓ రోల్ మాడల్‌గా నిలవబోతున్నదని అన్నారు. రైతుబీమా పథకం దేశానికే మార్గదర్శకంగా మారనుందని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని తపిస్తున్న సిఎం కెసిఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా అనేకానేక చర్యలు తీసుకుని మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఇలా వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషి, ప్రవేశపెట్టిన పథకాలు గురించి సీఎం కేసీఆర్.. ప్రధాని మోదీకి వివరించినా పాటించే స్థితిలో లేరని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ వ్యవసాయరంగంలో నంబర్‌వన్ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బీమా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే నామినీకి పది రోజుల్లో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందుతుందని చెప్పారు. అందుకే ఈ పథకాలను తెలుసుకున్న దేశంలోని అన్ని రాజకీయపార్టీలు సీఎం కేసీఆర్‌ను కొనియాడుతు న్నాయన్నారు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతుబీమా పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఎన్నడూలేని విధంగా పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామని, పక్క రాష్ట్రాల్లో సరైన మద్దతు ధర లభించని రైతులు కూడా తెలంగాణకు వచ్చి అమ్ముకుంటున్నారని తెలిపారు. పోడు భూముల్లో వ్యవసాయం చేసే రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. కాళేశ్వరం సహా చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తయితే ఇక సాగునీటికి ఢోకా ఉండదన్నారు. ఇప్పటికే చెరువుల పునరుద్ధరణ జోరుగా సాగుతోందన్నారు. దీంతో సేద్యం అన్నది రైతుకు భారం కాబోదన్నారు. దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని మంత్రి పేర్కొన్నారు. : ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలోనే తెలంగాణ ఒక్కటేనన్నారు.రాష్ట్ర ఆవిర్భావం మొదటి ఏడాదిలో కరెంట్ ఇబ్బంది ఉండేదని, పక్క రాష్ట్రాల నుంచి అతికష్టం మీద విద్యుత్‌ను కొనుగోలు చేసి 25లక్షల మంది బోర్లకు విద్యుత్‌ను అందించామన్నారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నమని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. తెలంగాణలో 24గంటల కరెంట్, నీళ్లు, పెట్టుబడి, ఎరువులు, విత్తనాలు ఇస్తున్నరని, తాముకూడా తెలంగాణలో కలుస్తామని మహారాష్ట్ర,కర్నాటక బార్డర్ రైతులు అంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి ఇన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్న సీఎం దేశంలో కేసీఆర్ ఒక్కరేనని ఆయన స్పష్టంచేశారు



టీయూడబ్ల్యూజే, ఐజేయూ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ ఉత్సవంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం. టీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, మోర పెల్లి ప్రదీప్ కుమార్, గడ్డల హరికృష్ణ లను శాలువాలతో సత్కరించారు.



మంగళవారం ఏరువాక పౌర్ణమి మరియు వటసావిత్రి వ్రతం సందర్భంగా విశ్వ గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధి గాయత్రి జ్ఞాన మందిర్ లో గాయత్రి హెూమం మృత్యుంజయ హెూమం నిర్వహించగా పాల్గొన్న పరివార్ కార్యకర్తలు కనపర్తి నాగభూషణం దంపతులు కాసం అశోక్ గుప్త దంపతులు, కుందారం ప్రభాకర్ దంపతులు కోరుట్ల శ్రీధర్, సంపత్ కుమార్, తులసిరామ్ యాదవ్, దేవరకొండ ప్రసాద్, భాస్కర్, కటకం వైదేహి, కొమురవెల్లి లక్ష్మి తదితరులు. తదుపరి అన్నదాన కార్యక్రమం జరిగింది.




గాదె వెంకటయ్య మొదటి వర్ధంతి సందర్భంగా జనగామ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానంలో పాల్గొన్న మనవడు, జనసేన పార్టీతెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకుడు గాదె పృథ్వి, నామాల సిద్దు గౌడ్, పాలకుర్తి నియోజకవర్గం ప్రశాంత్ రెడ్డి, పవన్, రిజ్వాన్,జోగు భాస్కర్, కర్రె రాజశేఖర్, మామిండ్ల సాయిరాం, రంజిత్, శివ, గుజ్జుల నాలిన్, రోహిత్, వాసిం, నామాల సిద్ధులు గౌడ్, మను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్.

## పిడుగుపాటుకు గేదె మృతి

**తరిగొప్పుల జూన్ 14 (ప్రజామంటలు):** పిడుగుపాటుకు గేదె మృతి సంఘటన మండల కేంద్రానికి చెందిన పుప్పాలా ఐలయ్య గేదెలను పొలం వద్ద మేపుతుండగా వర్షంతో పాటు పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఆయన పాడి గేదె మృతి చెందింది. ఆ రెతుకు 60 వేల రూపాయల వరకు వాటిల్లిందని కన్నీరు మున్నీరుగా వున్న, ఆ రైతు ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.







టీయూడబ్ల్యూజె (ఐజెయూ) నూతన కార్యవర్గ కోశాధికారి మంద శ్రవణ్ కుమార్ గౌడ్, ఆర్గనైసింగ్ కార్యదర్శి పూడూరి శోభన్ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకారోత్సవములో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు స్వాగతం పలికి పూల భోకే అందజేశారు.

## వైద్య సిబ్బంది సేవలు మరువలేనివి

**మల్యాల జూన్ 14 (ప్రజామంటలు):** కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు మరువలేనివని మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలన 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సుపరిపాలన గరీబ్ కల్యాణ సేవా కార్యక్రమంలో భాగంగా మల్యాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి శాలువాతో ఘనంగా




సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, ఎంపీటీసీ రాచర్ల రమేశ్, నాయకులు వెంకట స్వామి యాదవ్, ముదిగంటి రాజు, నులుగొండ సురేష్, నక్క అనిల్, గాజుల మల్లేశం బీజేపీ మండల వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి మండలం మానాల దెగావత్ తండా సర్పంచ్ దెగావత్ సరిత - తిరుపతి సోదరుని వివాహ వేడుకల్లో పాల్గొని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆశీర్వదించారు. పాల్గొన్న మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసి లు, ప్రజాప్రతినిధులు

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ధర్మకంచలో మేముసైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన



వచ్చింది. ముఖ్య అతిథిగా కె.కె. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్ రాజా పాల్గొనగా అతిథులుగా 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, 30వ వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్, మార్వెస్ అకాడమీ డైరెక్టర్ దీప్తి రమేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మేముసైతం ఫౌండేషన్ ప్రజలకు ఎంతో ముఖ్యమైన వైద్యం ఉచితంగా అందించడం చాలా గొప్ప ఆలోచన అని, భవిష్యత్తులో మా అందరి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మెడిసిన్ అందించి అవసరం అయితే కె కె హాస్పిటల్ లో వైద్యం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేముసైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్, జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్ను కార్తీక్, మహ్మద్ అబ్బాస్, ఆసద్ సుభాస్, గుంటి సాయి, వెంపటి అజయ్, కందుకూరి అరుణ్, లక్ష్మణ్, అరుణ్ పాల్గొన్నారు.

## మాదిగల సంగ్రామ యాత్రకు ఎం.ఎస్.పి. నేతల సంఘీభావం

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర నేటితో ఏడవ రోజుకు



చేరుకుంది. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామంలో పాదయాత్ర బృందాన్ని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, ఎం.ఇ.ఎఫ్ జాతీయ సంయుక్త కార్యదర్శి చెప్పాల ప్రసాద్ మాదిగ, ఎం.ఎస్.పి నేత నీర్మాల భాస్కర్ మాదిగ, ఇనుముల యాదగిరి మాదిగ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాదయాత్ర బృందానికి పండ్లు అందజేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం. ఎస్పీ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నరసయ్య మాదిగ, ఎం.ఇ.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ.. బీజేపీకి ముచ్చెమటలు పట్టించే విధంగా వర్గీకరణ చేసే అధికారం ఉండి కూడా పార్లమెంటులో బిల్లు పెట్టకుండా చేస్తున్న మోసాన్ని ప్రతిపల్లెలో వివరిస్తూ మాదిగల సంగ్రామ యాత్ర కొనసాగుతుండడం, ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ నేతృత్వంలో అన్ని అంశాలను వివరిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తూ 27 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట లక్ష్యాన్ని సాకారం చేసేలా పోరాటానికి రంగం సిద్ధం చేయడం, పాదయాత్ర బృందం ఆదిశగా నడవడం అభినందనీయమని అన్నారు. వర్గీకరణకు చట్టబద్దత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర బృందం సభ్యులు ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, ఇనుముల ప్రభాస్ మాదిగ, పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మరియు ఎంఎస్పీ నేతలు మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి మాదిగ, మండల సీనియర్ నాయకులు అల్వాల అనిల్ మాదిగ యాచారి వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె, ఐజెయు అనుబంధ జిల్లా శాఖ నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతల స్వీకరణ

### పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, జెడ్పి, మున్సిపల్ చైర్‌పర్సన్స్

**జగిత్యాల జూన్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్, (ఐజెయు అనుబంధ) జగిత్యాల జిల్లా శాఖ నూతన కార్యవర్గ కమిటీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం స్థానిక పద్మనాయక




కల్యాణ మండపంలో నిర్వహించారు. టీయూడబ్ల్యూజె ( ఐజెయూ) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాస్ రావు, ఎ. ప్రదీప్ కుమార్ తో ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, గాజుల నాగరాజు, కోటగిరి దశరథం తో పాటు సంయుక్త కార్యదర్శులు అల్లె రాము,దానము కిషన్ కోశాధికారి మంద శ్రవణ్ కుమార్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూదూరి శోభన్, నూతన కార్యవర్గం మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బాధ్యతలుచేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఈశ్వర్ తో పాటుగా, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యే లు డా.సంజయ్ కుమార్, కె.విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, వైస్ చైర్మెన్ వి. హరిచరణ్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ , డిసిఎంఎస్ చైర్మెన్ డా. ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్, టీ యూ డబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా పూర్వ అధ్యక్షుడు జె. సురేందర్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షులు పి. మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, బుగ్గారం జడ్పీటిసి బాదినేని రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తమవంతుగా జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారము కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా పూర్వ అధ్యక్షులు సురేందర్ కుమార్ జిల్లా ఐజెయూ ఎన్నికల అధికారి టీవీ సూర్యం తదితరులు మాట్లాడుతూ.... జర్నలిస్టులకు నివేశన స్థలం తో పాటు నిర్మాణం పూర్తి చేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జిల్లా అక్రిడేషన్ కమిటీ లో ఉర్దూ పత్రిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు జగదీశ్వర్, రమేష్ , రాజ్ కుమార్, రమణారెడ్డి రంజిత్, రాజేష్, నంబులాద్రి, లక్ష్మణ్ శ్యామ్ సుందర్, అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీశైలం, కర్నె సంతోష్, జిల్లాలోని వివిధ మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### - మంత్రి కొప్పుల

**బుగ్గారం జూన్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మన ఊరు - మన బడి' రైతుబంధు, రైతుబీమా పథకాలను తీసుకువచ్చిందన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు అమలుతో ఆదర్శంగా నిలిచిందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికే 'మన ఊరు %--% మన బడి'



కార్యక్రమం కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా నిలువనున్నదని సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ, బుగ్గారం, మద్దునూర్ గ్రామాల్లో పల్లె ప్రగతి, మన ఊరు..మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మౌళిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కోరంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు పునరుద్ధరణ, కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమం మొదటి దశలో 9,123 పాఠశాలల్లో రూ. 3497.62 కోట్లతో 12 రకాల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, యంపిపి బాదినేని రాజమణి, వైస్ యంపిపి జోగినిపల్లి సుచెంధర్, ఎంపీటీసీ రెండ్ల లక్ష్మి, సర్పంచ్ గాదె తిరుపతి, ఎస్ఎంసి చైర్మెన్లు పాతకాల రమేష్, పెరుక రమేష్, కో. ఆప్షన్ సభ్యులు రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ట్రెయినింగ్ ఫర్ ట్రయినర్ కార్యక్రమంలో భాగంగా కొత్తగా వచ్చిన మిడ్వైఫరీ సిస్టర్స్ తెలిగ్గా కాన్పు కోసం పీహెచ్సీ లో ఏఎన్ఎం, ఆశ లకు ట్రెయినింగ్ ఇచ్చారు. పాల్గొన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, పీఓ ఎంసీహెచ్ డాక్టర్ కరుణశ్రీ, ట్రెయినర్ బి సంధ్యారాణి, మాలతి, పద్మ

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిఎల్‌పిఓ

**తరిగొప్పుల జూన్ 14 (ప్రజామంటలు):** మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా మండలకేంద్ర కనీల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న నీటి తొట్టి నిర్మాణం పనులను డీఎల్పీవో పార్థసారధి పరిశీలించారు. పల్లెప్రగతిలో



భాగంగా పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఆలామ్, సర్పంచ్ దామెర ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, హెచ్ఎం కళావతి, ఉపాధ్యాయులు మానుక సంపత్, అంగన్వాడీ టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట పండిద్దాం - అధిక లాభాలు పొందుదాం పోస్టర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి జూన్ 14 (ప్రజామంటలు):** పత్తి పంట పండించడానికి మన




రాష్ట్ర వాతావరణం దేశంలోనే అత్యంత అనుకూలమైనదని మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా వాణిజ్య పంటలతో పోల్చుకుంటే పత్తి సాగు అధిక ఆదాయాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, జడ్పీటిసి వంగ రవి, తహశీల్దార్ పోలం ఉమారాణి, ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్, టీయుడబ్లుజే సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, సిడిపిఓ స్వరూప, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపీపీ మాడుగుల ఏ్రజ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి నిర్వాసితులపై లాఠీ-ఛార్జ్ అమానుషం

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** గౌరవెల్లి రిజర్వాయర్ భూనిర్వాసితులపై పోలీసులను ప్రభుత్వం ఉసిగొల్పుతుందని, నిర్వాసితులు చేస్తున్న పోరాటాలను అణిచి వేస్తుందని సిపిఐ (యంయల్) కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా విమర్శించారు. నిర్వాసితులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయటాన్ని ఖండిస్తూ ఆ పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. సిద్ధిపేట జిల్లా అక్కన్న పేట మండలంలో నిర్మిస్తున్న గౌరవెల్లి రిజర్వాయర్ ముంపునకు గురవుతున్న గుడాటిపల్లి గ్రామంలో రాత్రి పూట పోలీసులు భూ నిర్వాసితుల ఇండ్లపై దాడులు చేయడాన్ని అమానుష చర్యగా పేర్కొన్నారు. భూ నిర్వాసితులు నష్టపరిహారం కోసం ఆందోళనలు చేస్తూ సర్వేలను అడ్డుకున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం వివాదాస్పదంగా మారిందని తెలిపారు. భూ నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## హుస్నాబాద్ బంద్ ప్రశాంతం

**హుస్నాబాద్ జూన్ 14 (ప్రజామంటలు):** సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుడాటిపల్లి భూ నిర్వాసితులపై పోలీసుల లాఠీచార్జ్ కు నిరసనగా హుస్నాబాద్ లో టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండి దుకాణ సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, బ్యాంకులు, వ్యాపార సముదాయాలు తెరుచుకోలేదు. హుస్నాబాద్ పట్టణం లోని వర్తక వ్యాపారులు అందరూ గుడాటిపల్లి భూ నిర్వాసితులపై జరిగిన లాఠీఛార్జి కి నిరసనగా బంద్ లో పాల్గొన్నారు. ఆర్టీసీ బస్సులు యధావిధిగా నడుస్తున్నాయి. బంద్ పిలుపు



నేపథ్యంలో హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నేతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలతో కలిసి గుడాటిపల్లి భూ నిర్వాసితులు రాస్తారోకో లో పాల్గొన్నారు. లాఠీ ఛార్జ్ కు బాధ్యత వహించి స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ భూ నిర్వాసితులకు వెంటనే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చెయ్యాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కనీసం మహిళ



కానిస్టేబుళ్లను కూడా పెట్టకుండా పోలీసులు మహిళలను రోడ్డుపై ఇడ్చి కొట్టారని దీనిపై మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. మునుపెన్నడూ లేని విధంగా హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా జరగడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గడపగడపకు బిజేపి

**ధర్మపురి జూన్ 14 (ప్రజామంటలు):** పట్టణంలోని బోయవాడలో గడప గడపకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 8 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన సంస్కరణల గురించి సేవా, సుపరిపాలన, గరీబ్ కళ్యాణ్, ఉజ్వల యోజన కింద (9) కోట్ల మంది మహిళలకు ఎల్‌పిజి కనెక్షన్లు, 25 కోట్ల జన్ దను ఖాతాలు, 75లక్షలకు స్వయం సహకార బృందాలతో 8 కోట్ల మంది మహిళా పారిశ్రామికవేత్తలకు అనుసంధానం. స్టాండప్ ఇండియా కింద ఇచ్చిన రుణాలలో 80 %శాతం మహిళలకు, ముద్ర యోజన లబ్ధిదారుల్లో 68% శాతం కంటే ఎక్కువ మహిళలు. కరపత్రం ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, బాకీ రాజేష్, కొనపర్తి ప్రసాద్, బాకీ అనిల్, దివిటి శ్రీధర్, సంగి మాధవ్, తవుటం మహేష్, కశెట్టి హరీష్, అప్పం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల మండల కేంద్రములో పశువైద్యదికారి డాక్టర్ నెహ ఆద్వర్యంలో ఉచిత నట్టల నివారణ టీకాలను పంపిణీ చేసిన జేవిఓ రాజేశ్వర్. పాల్గొన్న రైతులు.

# భునిర్వాసితులకు మద్దతుగా వెలుతున్న కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

**భీమదేవరపల్లి జూన్ 14 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ అన్న ఆదేశానుసారం గౌరవెల్లి భునిర్వాసితులపై లాఠీచార్జ్‌కి నిరసనగా మంగళవారం హుస్నాబాద్ బంద్ కు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ ఐన




వారిలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిదురాల సురేష్, భీమదేవరపల్లి ప్రధాన కార్యదర్శి మీస మహేష్, బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాల మురళి, చిటుకూరి రామచంద్రం, మహమ్మద్ వలి, కృష్ణారెడ్డి, మాడుగుల యాదగిరి, కోటి, మోహన్, రవీందర్ రెడ్డి మరియు సీనియర్ కార్యకర్తలు, యూత్ నాయకులు నేతుల మోహన్, తాళ్లపల్లి కిరణ్, మాడుగుల మహేష్ తదితరులను అరెస్ట్ చేశారు.



తెలంగాణ రాష్ట్రం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో తెరాస పార్టీ లో చేరిన వెల్గొండ గ్రామ సర్పంచ్ గాదె తిరుపతి మరియు యువకులు

# జరసం ఆద్వర్యంలో "ఏరువాక పున్నమి ముచ్చట్లు"

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** జనగామ రచయితల సంఘం (జరసం) మంగళవారం "ఏరువాక పున్నమి ముచ్చట్లు" కార్యక్రమంలో భాగంగా జనగామ గ్రెయిన్ మార్కెట్‌లో కవి సమ్మేళనం నిర్వహించారు. జరసం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కవి సౌజన్య,స్వర్ణ కంకణ గ్రహీత డాక్టర్ లింగంపల్లి రామచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఏరువాక పున్నమి ముచ్చట్లు మంచి కార్యక్రమమని అన్నారు. ఏరువాకతో రైతు జీవితం ప్రారంభమౌతుందని, రైతు అవశ్యకత ను కవులు తమ కలాల ద్వారా సాహిత్యం సృజించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కవులు




రెడ్డి రత్నాకర్ రెడ్డి, పెట్లోజు సోమేశ్వరాచారి, జి.కృష్ణ, ఆకుల వేణుగోపాల్ రావు, పొట్లబత్తిని భాస్కర్, నక్క సురేష్, బెళ్లి ప్రభాకర్, కొట్టె శ్రీశైలం, చిలువేరు సాయికిరణ్, మోహన్ కృష్ణ భార్గవ, రేణుకుంట్ల మురళి, కొడం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం

# అమలుకు ట్రిబ్యునల్లు

### నేడు ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం

**జగిత్యాల జూన్ 14 (ప్రజామంటలు):** వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యతను పిల్లలు విస్మరిస్తున్నారు. కన్నవాళ్లను కాదంటున్నారు. వయస్సు పై బడిన తల్లిదండ్రులపై వేధింపులు ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయిన నేపథ్యంలో తీవ్రతను గుర్తించిన ఐక్య రాజ్య సమితి వేధింపుల నివారణ కోసం ప్రతి సంవత్సరం జూన్ 15 న ప్రపంచ వయోవృద్ధులవేధింపుల నివారణ దినోత్సవం



గా జరుపు కోవడానికి నిర్ణయించింది. ఈ మేరకు సభ్య దేశాలన్నిటికీ నెంబర్. 66/127 తేదీ.11 -09 -2011 ద్వారా తీర్మానం చేసి ఆదేశాలను జారీచేసింది.అందులో ఉన్న మన భారత దేశం కూడా ఈ దినోత్సవం ను జరుపు కొంటుంది. వృద్ధులైన



తల్లిదండ్రులను సంరక్షణ కోసం, వారిపై వేధింపులు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తల్లిదండ్రుల వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 ను రూపొందించినప్పటికీ అట్టి చట్టానికి కేంద్ర ప్రభుత్వం 20011 లోనే నియమావళి ని తయారు చేసి అన్ని



రాష్ట్రాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్ని రాష్టాలను కేంద్రమును ఆదేశించింది. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఈ చట్టం అమలు కు ఎలాంటి చర్యలు తీసుకోక పోగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్ని జిల్లాల్లో కలెక్టర్ లను ఆదేశించారు.ఇదే సమయంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అనే సంస్థను ఆ సంఘానికి అధ్యక్షుడుగా పి.నర్సింహ రావు నియమితులయ్యారు. 33 జిల్లాల్లో ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ లు రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు కృషితో ఏర్పాటు అయ్యాయి. జగిత్యాల జిల్లాలో రిటైర్డ్ తహాశీల్దార్, పలు సంఘాల గౌరవ అధ్యక్షుడుగా పనిచేస్తున్న హరి అశోక్ కుమార్ ఏకగ్రీవంగా జిల్లా అసోసియేషన్ కు ఎన్నికల్లో గెలిచి జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ కు కృషి చేస్తున్నారు.

**జగిత్యాల జిల్లాలో 86 వేల 869 మంది వయోవృద్ధులు:**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు జగిత్యాల జిల్లా లోని 18 మండలాలు 5 మున్సిపాలిటీ ల్లో సర్వే చేయగా 86,869 మంది 60 సంవత్సరాల పై బడిన వయోధికులు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఇందులో 36 శాతం వృద్ధులు నిరాదరణకు గురవుతుండగా, 20 శాతం మంది వృద్ధులు వివిధ నగరాల్లోని వృద్ధాశ్రమాల్లో ఉంటున్నారు. మిగిలిన 44 శాతం మంది వృద్ధులు తమ కూతుర్లు,కొడుకుల వద్ద వారి స్వంత నివాసాల్లో జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుకు ట్రిబ్యునల్ చైర్మన్ లుగా జగిత్యాల డివిజన్ కు ఆర్డీవో మాధురి,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ లకు ఆర్డీవో వినోద్ కుమార్ వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రవి అప్పిలేట్ అధికారిగా ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తు0డడంతో రాష్ట్రములో వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో నెంబర్ వన్ గా జగిత్యాల జిల్లా నిలిచింది.

**నేడు హైదరాబాద్ లో ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల నివారణకు భారీ సదస్సు, ర్యాలీ**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పి. నర్సింహారావు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఉప్పల్ మేకల భారతి ఫంక్షన్ హాలులో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్, మంత్రులు హరీష్ రావు,శ్రీనివాస్ గౌడ్,ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్, సీనియర్ సిటిజెన్స్ శాఖ డైరెక్టర్ బి.శైలజ, రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ మురళీధర్



భగవత్,ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి,మైనం పల్లి హన్మంత్ రావు,సాక్షి ఎడిటర్ మురళి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్న ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహ రావు,ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటయ్య గౌడ్ లు సారథ్యం వహిస్తున్నారు.

**మరిన్ని సేవలు అందించాలి: హరి అశోక్ కుమార్**

జగిత్యాల జిల్లాలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వం తరపున కోటి రూపాయల నిధులు మంజూరు చేసి వృద్ధాశ్రమాన్నీ నిర్మిస్తు0డడం హర్షణీయము.అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్త మున్సిపల్, పంచాయితీ రాజ్ చట్టంలో సీనియర్ సిటిజెన్స్ కు కో ఆప్షన్ మెంబర్లుగా అవకాశం కల్పించడం తో మా సంఘ ప్రతినిధులు పలువురు ఎన్నికయ్యారు. అయితే మా సీనియర్ సిటిజెన్స్ కు జిల్లా కేంద్రంలో, డివిజన్,మండల గ్రామ కేంద్రాల్లో సంచార వైద్య శాలలు ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం ప్రయాణ రాయితీలు ఇవ్వాలి. పోలీసు స్టేషన్లలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులో సీనియర్ సిటిజెన్స్ కు గౌరవమిచ్చి వారి సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలి. జిల్లాలో ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్ లు జిల్లా కలెక్టర్ రవి ఆధ్వర్యంలో వృద్ధుల కేసులు సత్వరం పరిష్కరిస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ సహకరిస్తున్నారు.

హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ అల్ సినియర్ సిటిజెన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా

వృద్ధుల కేసులు విచారిస్తున్న ఆర్డీవో మాధురి

వయోవృద్ధుల వేధింపుల నివారణ పత్రిక ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్.

వృద్ధుల వసతి గృహ నిర్మాణ శంకుస్థాపన లో మంత్రి ఈశ్వర్ ను సన్మానిస్తున్న సీనియర్ సిటిజెన్స్

# జనగామ టీహబ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ అభినందనీయం

## - పాగాల సంపత్ రెడ్డి

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని టీహబ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ఏర్పాటు చేసి సంవత్సరం అయిన



సందర్భంగా జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి సెంటర్ లో మంగళవారం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... జిల్లా కేంద్రంలో ఏర్పాటైన మొదటి సంవత్సరం లోనే ఇరవై అయిదు వేల నూట ఇరవై మూడు మంది పేషెంట్స్ సుమారు నాలుగు లక్షల ఎనభై ఆరు వేల రకాల రక్త పరీక్షలను చేయడం అభినందనీయమని అన్నారు.

ఇవే పరీక్షల్లో ప్రయివేట్ లో చేసినట్టయితే సుమారు పది కోట్ల నలభై తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసేవని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ తెలంగాణ డయాగ్నోస్టిక్ ప్రజలు ప్రయివేటుకు వెళ్లకుండగా గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు అహర్నిశలు కృషి చేస్తూ జనగామ అభివృద్ధిపథంలో నడుస్తుందని సంపత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి హెల్త్ డేలో సర్పంచ్ వినోద

**తిమ్మాపూర్ జూన్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇందిరా నగర్ గ్రామం పల్లెప్రగతిలో భాగంగా గ్రామసర్పంచ్ కాటిక వినోద ఆధ్వర్యంలో యంపిడివో రవిందర్ రెడ్డి, మెడికల్




ఆఫీసర్ శ్రీనివాస్, మలేరియా డా. రాజాగోపాల్, ఇందిరానగర్ గ్రామాన్ని సందర్శించి డ్రైడేలో పాల్గొన్నారు. గ్రామ పరిసర ప్రాంతంలో పరిశుభ్రతపైన అవగాహన కల్పించారు. వాడవాడ తిరుగుతు పరిసరాలను పర్యవేక్షిం చుతూ గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యు, మరియు సిజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామములోని రోడ్లు మరియు మురికి కాలువలోని నీటి నిల్వయందు ఆయిల్ బాల్స్ వేయించడం మరియు బ్లీచింగ్ పౌడర్, సున్నం వేదచల్లుతూ దోమల వ్యాప్తి నిర్మూలన కొరకు పాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకఅధికారి కృష్ణస్వామి పంచాయితి కార్యదర్శి కవిత, కో- అప్షన్ సభ్యులు గంగిపల్లి సంపత్, ఏఎన్ఎం సభీహా, ఆశా కార్యకర్త రజిత, సీఏ సంధ్య, రాజమణి అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మిదేవి, స్వరూప గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా అంతర్గాం గ్రామంలో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య యొక్క సతీమణి లత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు విద్యాసాగర్ రావు, డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, డిసిఎంఎస్ చైర్మన్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోగ శ్రావణి, బుగ్గారం జడ్పిటిసి బాదినేని రాజేందర్



# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

**కరీంనగర్ జూన్ 14 (ప్రజామంటలు):** ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ మరియు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి, ఈడి నోటీసులు పంపడాన్ని నిరసిస్తూ, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... దేశం కోసం ప్రాణత్యాగం చేసినటువంటి కుటుంబ సభ్యులైన సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై కక్ష పూరితంగా ఈ డి నోటీసులు పంపడాన్ని దేశవ్యాప్తంగా ప్రజలంతా తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం సైనికులమై గర్జిస్తాం అన్నారు. దేశంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను వేలం వేస్తూ, అమ్ముకుంటున్న మోడీకి ఈడీ నోటీసులు పంపి జైల్లో పెట్టాలి. ఎలాంటి మచ్చ లేని మా నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కక్షపూరితంగా నోటీసులు పంపుతున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ రకరకాలుగా ప్రజల్ని వంచిస్తూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్, మరియు నిత్యావసర వస్తువుల ధరలను పెంచి, ప్రజలను రోడ్లమీద పడేస్తున్నారన్నారు. రూపాయి విలువ పడగొట్టి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా బిజెపి నాయకులను జైల్లో పెట్టాలన్నారు, మా నాయకుల మీద ఈగ వాలినా చూస్తూ ఊరుకోబోమని బిజెపి నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి బాబు, గుండాటి శ్రీనివాసరెడ్డి, విక్టర్, ఎజ్రా, ఎండి చాంద్ ,శబనా మహమ్మద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, యనమల మంజుల, షాహిన్ షా ,దండి రవీందర్ ,సలీమ్ ఉద్దీన్, ముక్క భాస్కర్, నదీం, జీలకర్ర రమేష్, కుంభాల రాజు కుమార్ పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి 12వ రోజు వైశ్య భవన్ రోడ్

**జనగామ జూన్ 14 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ పరిధిలో పట్టణ




ప్రగతి 12వ రోజు వైశ్య భవన్ రోడ్, కూరగాయల మార్కెట్ లో పర్యటన చేశారు. గతంలో శానిటేషన్ సిబ్బంది రెగ్యులర్ వచ్చే వారు కాని ప్రస్తుతం రెగ్యులర్ గా రావడం లేదని సిబ్బంది పెంచమంటే అధికారులు పెంచడం లేదని, గత పదిహేను ఇరవై సంవత్సరాల ఉన్న సిబ్బంది ఇప్పుడు అదే సిబ్బంది ఉన్నారని, గతంలో చాలా సార్లు కౌన్సిల్లో ప్రస్తావించమని, సిబ్బందిని పెంచితెనే శానిటేషన్ రెగ్యులర్ అవుతుందని మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారి మంద లక్ష్మి, లైన్ మెన్ ఏల ప్రదీప్, ఆర్.పి. నాగమణి వార్డు సభ్యులు పెద్ది సత్తు, గుమ్మడవెల్లి మనోహర్, ఆరుట్ల లక్ష్మారెడ్డి, చెంచారపు సోమిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకర్మ

స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సర జ్యేష్ఠ శు.షష్ఠి
తేది:05-06-2022 ఆదివారం ఉ.9.15 ని.లకు



శ్రీ మెండు శ్రీనివాస్ గారు

పరమపదించినారని తెలుపుటకు చింతించుచున్నాము.
తేది:15-06-2022 బుధవారం పెద్దకర్మ, పుణ్యాహవాచనము,
జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి,
ఆయన గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.

కార్యస్థలము: మయూరి గార్డెన్స్,
(పాత శ్రీదేవి థియేటర్), ఆదర్శనగర్, పరకాల.
సెల్: 9908372589
సహపంక్తి భోజనం: మ.గం.12.30 ని.లకు

ఇట్లు
భార్య : మెండు శ్రీదేవి
కుమారులు : మెండు రానాపుష్పక్
మెండు మహేష్
మరియు బంధుమిత్రులు



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**జగిత్యాల జూన్ 14 (ప్రజామంటలు):** రక్తదానం ఒక మహద్భాగ్యంగా భావిస్తూ, ఆపదలో ఉన్నవారికి అత్యవసర సమయంలో నిస్వార్థంగా రక్త దానం చేస్తున్న రక్త దాతలకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్థానిక యువత పాల్గొని రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ రవి తో పాటుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి. శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, బొడ్ల జగదీశ్, రోటరీ , ఆపి ప్రతినిధులు టివి సూర్యం, ఎవిఎల్ఎన్ చారి, ఎన్. రాజు, ఆంటోని ముత్తు, ప్రతాప్ , నర్సింగ్ కళాశాల అధ్యాపక బృందం మరియు బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డా.రవికుమార్, రక్తదాన మోటివేటర్ కొమురవెల్లి వేణుగోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ముందుగా నర్సింగ్ కళాశాల విద్యార్థినులచే ప్రపంచ రక్తదాతల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## పట్టణ ప్రగతిలో భాగంగా ప్రజలు భాగస్వామ్యులు కావాలి

- ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్ పర్సన్

**జగిత్యాల జూన్ 14 (ప్రజామంటలు):** 4వ విడత పట్టణ ప్రగతిలో భాగంగా 20, 21, 37వ వార్డ్ లలో మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల అభివృద్ధికి మంచి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గత ప్రభుత్వాలు ఎక్కడ కూడా నర్సరీలు పెట్టలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చినక మన పట్టణంలో 10 లక్షల మొక్కలు పెంచినామని, మన పట్టణం బాగు పడాలంటే తడి, పొడి చెత్త గూర్చి ప్రతి ఒక్కరు విస్తృత ప్రచారం చెయ్యాలని తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ....ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మున్సిపల్



శాఖ మత్యులు కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశెట్టిన పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి రోజు 3 వార్డుల చొప్పున స్పెషల్ డ్రైవ్ కింద తీసుకొని స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రజా సమస్యలు వార్డ్ సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాం. జగిత్యాల పట్టణం అభివృద్ధి చెందడం లో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నాం. మనం మన పిల్లల్ని ఎంత వున్నతంగా ఉంచాలనుకుంటున్నామో అలాగే వారికి మనం ఇచ్చే బహుమతి మంచి కాలుష్య రహిత పట్టణాలని భవిష్యత్తు తరాలకు ఇవ్వాలని కోరుకుంటున్నాం. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధ్యం. తడి, పొడి చెత్త గూర్చి అందరం కలసి విస్తృత ప్రచారం చేయ్యలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ అనుమల్ల కృష్ణహరి, అల్లే గంగసాగర్, వైస్ చెర్మెన్, వార్డ్ ప్రజలు పద్మశాలి సంఘము నాయకులు, కమిషనర్ స్వరూపరాణి,డిఈ టీపీఎస్, ఏఈ, ఎస్ఐ కౌన్సిలర్స్, నాయకులు, వాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీలో డబ్బులు జమ వల్ల అనర్థాలు

**వైద్యం అందక రోగులు చనిపోవడం ఖాయం**

**సిఎం జగన్ నిర్ణయంపై మండిపడ్డ తులసిరెడ్డి**

**అమరావతి,జూన్14:** జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి అన్నారు. ఆరోగ్య శ్రీ డబ్బులు రోగుల ఖాతాల్లో వేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశం మరిన్నీ చిక్కులు తెస్తుందన్నారు. రోగులు ముందుగా బిల్లులు చెల్లిస్తే తప్ప ఆసుపత్రులు అడ్మిట్ చేసుకోవని, దీని వల్ల సకాలంలో వైద్యం అందక రోగులు చనిపోతారన్నారు. పేద రోగుల పట్ల సీఎం జగన్ యమధర్మరాజుగా మారడం శోచనీయమని తులసి రెడ్డి అన్నారు. జగన్ మూడేళ్ల పాలనలో నవరత్నాలు నకిలీ రత్నాలుగా, రంగు రాళ్లుగా, గులక రాళ్ళుగా, గుండ్రాళ్ళుగా మారాయని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. నవరత్నాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించారని మండిపడ్డారు.

ఏమీ చేయకున్నాఏదో చేశానని చెప్పుకోవడంతో ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ మూడేళ్ల పాలనలో మంజూరైన ఇళ్లు 15.60 లక్షలు కాగా.. పూర్తి అయినవి కేవలం 60,783 మాత్రమేనని విమర్శించారు. మద్యం ద్వారా రాబోవు 12 ఏళ్లకు వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి ఆర్థిక సంస్థల నుంచి రాష్ట్ర ప్రభుత్వం 9.62 శాతం వడ్డీతో రూ.8,300 కోట్లు అప్పు తీసుకుందన్నారు. దీంతో సమీప భవిషత్తులో కూడా మద్యపాన నిషేదం ఉండదని తేలిపోయిందన్నారు. ఇది మాట తప్పడం, మహిళలను నమ్మించి మోసగించడమేనన్నారు.

## పల్లెప్రగతిలో ఎమ్మెల్యేకు నిరసనలు

**మహబూబాబాద్,జూన్14:** డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు నిరసన సెగ తగిలింది. నర్సింహులపేట మండలం జయపురంలో పల్లెప్రగతికి వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు అడ్డుకున్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త ఇళు శంఖుస్థాపన శిలాఫలకం వద్ద బైఠాయించి ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు.



## పల్లె ప్రగతితో గ్రామాల్లో ప్రగతి సొబగులు

**కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య**

**మంత్రి కొప్పుల, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**బుగ్గారం జూన్ 14 (ప్రజామంటలు):** బుగ్గారం మండలం లోని వెల్గొండ గ్రామంలో 5వ విడత పల్లె ప్రగతి, మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సంద్భంగా మంత్రి జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ....రాష్ట్రంలో విద్య, వైద్యం పరంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిక ముందు ఏర్పడిన తర్వాత పల్లెల రూపురేఖలు మారాయన్నారు. గతంలో నాయకులు గ్రామంలో నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. నేడు పట్టణాలకు దీటుగా గ్రామాల్లో అభివృద్ధి పథంలో పాయనిస్తున్నాయని సూచించారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య అందిస్తున్నామని, బడిబయట పిల్లలను పాఠశాలలు ప్రారంభం నాటికి బడుల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రైవేటులో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం అనేక రాష్ట్రాలకు స్ఫూర్తి దయకంగా ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టుతో కాల్వలు, కుంటలు నిండుకుండాల తలపిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాధి ముబారక్, దళిత బంధు లాంటి అనేక పథకాలు ప్రపంచాన్ని ఆకర్షించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ బాదినేని రాజేందర్, ఎంపీపీ రాజమణి వైస్ ఎంపీపీ సుచెందర్, కో ఆప్షన్ రెహ్మాన్ ఎంపీటీసీ లక్ష్మి రవీందర్, ఎస్ఎంసి ఛైర్మెన్ రమేష్ అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రయల్ రన్ పేరుతో టిఆర్ఎస్ డ్రామా

**అర్ధరాత్రి విద్యుత్ నిలిపివేసి దాడి చేయడం పిరికిపంద చర్య**

**పరిహారం చెల్లిస్తే తెలంగాణ ఖజానా ఏమైనా దివాళా తీస్తుందా?**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**హుస్నాబాద్ జూన్ 14 (ప్రజామంటలు):** ట్రయల్ రన్ పేరుతో టిఆర్ఎస్ పార్టీ హైడ్రామా చేస్తుందని, గుడాటి పల్లి భూ నిర్వాసితులపై అర్ధరాత్రి విద్యుత్ నిలిపి వేసి దాడి చేయవలసిన అవసరం ఏముందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాల్సింది పోయి వారికి పరిహారం



చెల్లించకుండా ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం పట్ల టిఆర్ఎస్ పార్టీ పిరిగి పంద చర్య కు నిదర్శనమని ఆయన తెలిపారు. కూలి పనులు, కులవృత్తులు చేసుకొని జీవించే రైతుల పట్ల ఇంత అమానుషానికి ఒడి కట్టడం తగదని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అతి పేద ప్రాంతమైన ఈ ప్రాంతానికి పరిహారం చెల్లిస్తే తెలంగాణ ఖజానా ఏమైనా దివాళా తీస్తుందా? అని దుయ్యబట్టారు. కుట్రపూరితంగా, బంధుప్రీతి తో కెసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు తీసుకువచ్చారని విమర్శించారు. మొదటగా 1.4 టీఎంసీలు స్థాయి నుండి 8.3 స్థాయికి తీసుకు వచ్చి కుట్ర పూరితంగానే రైతుల భూములు లాక్కొని వారికి పరిహారం చెల్లించకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ ముక్కు ప్రాంతం నుండి సేకరించిన 16 వేల ఎకరాలు గుడాటిపల్లి నిర్వాసితులకు పరిహారంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగేదాకా పోరాటం చేస్తామని వారిపై జరిగిన లాఠీ ఛార్జి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హుస్నాబాద్ బంద్ కు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, ఒంటెల లింగారెడ్డి, ఆక్కు శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేందుకు దేశంతోనే పోటీ పడుతున్నాం

**2021 ఖరీఫ్ పంటల బీమా పరిహారం చెల్లింపు**

**బీమా పరిహారం రైతుల ఖాతాల్లో రూ. 2,977.82 కోట్లు జమ**

**2021 ఖరీఫ్ పంటల బీమా పరిహారం చెల్లి**

**చెన్నేకొత్తపల్లిలో సీఎం జగన్ పర్యటన**

**గతప్రభుత్వానికి నేటికి తేడా చూడాలని వ్యాఖ్య**

శ్రీసత్యసాయి,జూన్14: రైతులకు మేలు చేసే విషయంలో దేశంతోనే పోటీపడుతున్నామని సీఎం జగన్ అన్నారు. మన రాష్ట్రంలో మార్పు చూసి పక్క రాష్ట్రాలు అవలంబిస్తున్నాయని వెల్లడించారు. బీమా పరిహారం కింద రూ. 2,977.82 కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి లో సీఎం తెలిపారు. చెన్నేకొత్తపల్లిలో సీఎం జగన్ పర్యటించారు. 2021 ఖరీఫ్ పంటల బీమా పరిహారం చెల్లిస్తున్నామని..అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి న్యాయం చేస్తున్నామని వెల్లడించారు. ఖరీఫ్ పంట నష్టపోయిన 15.61 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని.. బీమా పరిహారం కింద రూ.2,977.82 కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని పంటల బీమా కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో దేశంతోనే పోటీ పడుతున్నామని సీఎం జగన్ అన్నారు. ఈ మూడేళ్లలో రైతుల కోసం లక్షా 28 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఏ సీజన్‌లో నష్టపోతే ఆ సీజన్ ముగిసేలోపే పరిహారాన్ని రైతులకు జమ చేస్తున్నామని.. పంట అమ్ముకునే విషయంలో ఏ ఒక్క రైతు నష్టపోకూడదన్నారు.అనంతపురం జిల్లాను ఎడారి జిల్లా అనేవారని.. దేవుడి దయ వల్ల అలాంటి పరిస్థితులు మారిపోతున్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గంగమ్మ తల్లి నేరుగా పైకి వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. చెన్నే కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో రైతన్నలకు రూ.2,977.82 కోట్ల బీమా పరిహారాన్ని మంగళవారం వారి ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2021 ఖరీఫ్‌లో పంటనష్టపోయిన 15.61 లక్షలమంది రైతులకు రూ.2,977.72 కోట్లు ఇస్తున్నామన్నారు. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే రైతులకు బీమా కింద రూ.885 కోట్లు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ పాలనలో మార్పును గమనించాలని కోరుతున్నాం. ఇంతకు ముందు బీమా వస్తుందో లేదో తెలియని పరిస్థితి. ఎవరికి వస్తుందో, ఎవరికి రాదో తెలియని పరిస్థితి. ఒక సీజన్‌లో నష్టం జరిగితే.. మళ్లీ మరుసటి ఏడాది అదే సీజన్ రాకముందే నేరుగా రైతుల చేతుల్లో పెడుతున్నాం. లంచాలు, వివక్ష లేకుండా పంటల బీమా పరిహారాన్ని చెల్లిస్తున్నాం. పారదర్శకంగా ప్రతిరైతన్న కుటుంబానికీ మంచి జరుగుతోంది. పంట నష్టపోతే, రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోతుంది. అందుకే పంటల బీమా విషయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం. గడచిన మూడేళ్లుగా రైతులకు పంట నష్టం విషయంలో ఈ ప్రభుత్వం తోడుగా నిలబడిందన్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో అక్షరాల ఐదేళ్ల కాలానికి పంటల



బీమా కింద 30.85 లక్షల మంది రైతులకు రూ.3411 కోట్లు ఇచ్చారు. ఇవాళ మీ బిడ్డ పాలనలో మూడేళ్ల కాలంలో అక్షరాల 44.28లక్షల మంది రైతులకు ఉచితంగా పంటల బీమా చేయించి రూ.6.685 కోట్లు చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను గమనించమని కోరుతున్నాను. గత ప్రభుత్వం పెట్టిన రూ.715.84 కోట్ల రూపాయల పంటల బీమా బకాయిలను కూడా మీ బిడ్డ ప్రభుత్వం చెల్లించింది. పంటల బీమాకు సంబంధించి గత ప్రభుత్వం బకాయిలు పెడితే.. ఈ ప్రభుత్వం ఏ సీజన్‌లో జరిగిన నష్టాన్ని.. మళ్లీ అదే సీజన్ వచ్చేలోగా పెడుతున్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో మనం గత పాలకులతో కాదు పోటీపడేది.. దేశంతో పోటీపడుతున్నాం. మన గ్రామాల్లో ఆర్బీకేలను చూసేందుకు కేంద్ర ప్రభుత్వ పెద్దలు వస్తున్నారు. ఆర్బీకేల ద్వారా వస్తున్న మార్పులను చూస్తున్నారు. మూడేళ్లుగా మన పాలనలో వచ్చిన మార్పులను చూడండని అన్నారు. గతంలో ఎప్పుడూ చూడని విధంగా వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ కింద రూ.23,875కోట్ల రూపాయలు ఈ ఒక్క పథకం ద్వారానే నేరుగా రైతన్నల చేతుల్లో పెట్టాం. జూన్ మాసం రాకముందే.. వ్యవసాయ పనులు రాకముందే... రైతు భరోసా సొమ్మును నేరుగా రైతన్నల ఖాతాల్లో వేశాం. మూడేళ్లలో చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా రైతుల కోసం మీ బిడ్డ ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాల రూ.1,27,823 కోట్లు. పంటల బీమాకు మొత్తం ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఇ-క్రాపింగ్ చేయించి ప్రతి రైతన్నకు పారదర్శకంగా చెల్లింపులు చేస్తున్నాం. సీజన్‌లో నష్టం జరిగితే.. సీజన్ ముగియకముందే ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. రైతులకు సున్నావడ్డీకింద రూ.1283 కోట్లు చెల్లించాం మూడేళ్లలో. గత ప్రభుత్వంలో ఐదేళ్లకాలంలో సున్నావడ్డీ కింద చెల్లించింది కేవలం రూ.782 కోట్లు. ఆర్బీకేలు రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాయన్నారు. పగటి పూటే 9 గంటలపాటు రైతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దీని కోసమే ఫీడర్లకోసం రూ.1700 కోట్లు పెట్టాం. గత ప్రభుత్వం పెట్టిన రూ. 8,845 కోట్ల ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించాం. ధాన్యం చెల్లింపులకోసం గత ప్రభుత్వం రూ.960 కోట్లు బకాయిలు పెడితే దాన్ని చెల్లించాం. విత్తనాల కొనుగోలు కోసం బకాయిలు పెట్టిన రూ. 384 కోట్ల డబ్బునుకూడా ఈ ప్రభుత్వమే చెల్లించింది. దురదృష్టవశాత్తూ రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతన్న కుటుంబానికి రూ.7 లక్షల వెంటనే ఇస్తున్నాం. కౌలు రైతు ఆత్మహత్య దురదృష్టవశాత్తు చేసుకుంటే వెంటనే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ధాన్యం కొనుగోలు కోసం మూడేళ్లలో దాదాపు రూ.45వేల కోట్లు ఖర్చు చేశాం. చంద్రబాబు ఐదేళ్లలో రూ.30-32వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. పాడి రైతులకు మంచి చేయడానికి అమూల్‌ను తీసుకు వచ్చాం. ప్రపంచంలోనే 8వ స్థానంలో ఉంది. చంద్రబాబు కంపెనీ హెరిటేజ్‌తో పాటు అందరు కూడా లీటరు రూ.5 నుంచి రూ.10లు పెంచాల్సిన పరిస్థితి వచ్చింది. అవినీతి లేకుండా, వివక్ష లేకుండా పథకాలు అమలు చేస్తున్నాం. ఒక్కపైసా కూడా అవినీతి లేదు. మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు.. నేరుగా మీ చేతికే వస్తోంది. గతంలో ఇది ఎందుకు జరగలేదు?. అప్పుడు నేరుగా గత పాలకుల చేతుల్లోకి డబ్బులు పోయేవి. గతంలో జరగనిది.. ఇప్పుడు మీ బిడ్డ పాలనలో జరుగుతుందని సిఎం జగన్ అన్నారు.

## క్రాప్ హాలిడేపేరుతో రైతులను రెచ్చగొడుతున్నారు

**గతంలో ఏ పనీచేయని చంద్రబాబు మంచి ఎలా అవతాడు**


**హామీలు ఇచ్చి మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు**

**ఆయనకు మద్దతుగా ఎల్లో మీడియా కథనాలు**

**బాబుపై సిఎం జగన్ తీవ్ర విమర్శలు**

**శ్రీసత్యసాయి,జూన్14:** గతంలో మాదిరిగా మోసాలు చేసే పరిస్థితి లేదని సిఎంజగన్ అన్నారు. మాట ఇచ్చి తప్పితే.. రైతు ఏమవుతాడన్న బాధ కూడా గత పాలకులకు లేకుండా పోయిందని అన్నారు. అలాంటి వాళ్లు రాజకీయాలకు తగునా అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఎలా మాట ఇచ్చాడు.. ఎలా మోసం చేశాడో మీరు చూశారు. ఆయన చంద్రబాబు నాయుడు. చంద్రబాబుకు ఏం చేస్తే మంచి జరుగుతుందని.. అది చేయడానికి ఉరుకులు పరుగులు తీసే మరో వ్యక్తి దత్తపుత్రుడు. ప్రజలను మోసం చేసి.. తోడుదొంగ లైన వీరిద్దరు... రాజకీయాల్లో ఉండేందుకు అర్హులేనా అని ప్రశ్నించారు. మనం ఏదైనా ఒక మంచి కార్యక్రమం చేస్తున్నాం అంటే... దాన్ని డైవర్ట్ చేయడానికి వారి మీడియా, ఒక చంద్రబాబు, ఒక దత్తపుత్రుడు.. వీళ్లంతా ఏకం అవుతారు. ఉన్నది లేనట్టుగా.. లేనిది ఉన్నట్టుగా .. అబద్దానికి రంగులు పూస్తారని అన్నారు. చంద్రబాబు వచ్చినా, దత్తపుత్రుడు వచ్చినా అడగండి. మీరిచ్చిన మేనిఫెస్టోను చూసి ఓట్లేశాం.. ఆ మేనిఫెస్టోను ఎందుకు అమలు చేయలేదని అడగండి. మేనిఫెస్టోలో రైతుకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయని ఈ చంద్రబాబు మంచోడంటారా అని అన్నారు. రుణమాఫీ అంటూ మోసం చేసి రైతులను నట్టేట ముంచి ఈ చంద్రబాబు మంచోడంట. ఉచిత విద్యుత్, ధాన్యం, విత్తన బకాయిలను, పంటల బీమాకూడా చెల్లించకుండా బకాయిలు పెట్టి ఎగ్గొట్టిన ఈ చంద్రబాబు మంచోడంట. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి అంశం అమలు చేశామని మేనిఫెస్టో చూపించి మీరే టిక్ పెట్టండి అని మీ ఇంటి దగ్గరకు మూడేళ్ల పాలన తర్వాత వచ్చి ఆశీస్సులను మీ బిడ్డ అడుగుతున్నాడు. ఇద్దరికీ తేడాను గమనించండని అన్నారు.

ఇకపోతే కోనసీమలో క్రాప్ హాలిడే అని రైతులను ఎందుకు రెచ్చగొడుతున్నారు. మీరు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను జగన్ అనే నేను తీర్చినందుకా అని నిలదీసారు.. కేంద్రం నుంచి సకాలానికే డబ్బు



రాకపోయిన 21 రోజుల్లోనే వారికి ధాన్యం డబ్బులు ఇవ్వడంకోసం కిందా మీదా ప్రయాస పడుతున్నాం.. మీ బిడ్డ ప్రయత్నాన్ని చూడలేకపోతున్నారా? అంటూ ఇదే చంద్రబాబును, మీ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌ని అడుగుతున్నాను. కోనసీమ జిల్లాకు అంబేద్కర్ అనే మహానుభావుడి పేరును పెట్టాం. ఒక దళిత మంత్రి, బీసీ మంత్రి ఇళ్లను కాల్చేశారు. ఒక జిల్లాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా అని పేరుపెడితే జీర్ణించుకోలేక పోతున్నారు. ఇదా సామాజిక న్యాయం?. ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండేందుకు అర్హులేనా?. మీ బిడ్డ మంత్రివర్గంలో 70శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు మంత్రులుగా ఉన్నారు. సామాజిక న్యాయానికి నిజమైన అర్థం చెప్తున్నాం. ఉద్యోగుల విషయంలో కూడా ఇదే ధోరణి. ఉద్యోగలకు ప్రతి విషయంలో మంచి చేస్తున్నాం. ఇంతకు ముందు ఎవ్వరూ కూడా సాహసం చేయలేదు. వారికి మంచి జరుగుతుందని వారికి నచ్చజెప్పి, వారిని కలుపుకుంటూ పోతే.. వారినికూడా రెచ్చగొట్టే దిక్కుమాలిన ఆలోచన చేస్తున్నారు. వీరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. మీ బిడ్డ ఎదుర్కోగలడు. దేవుడి దయ, మీ అందరి ఆశీస్సులతో మీ బిడ్డ ఎవ్వరినైనా ఎదుర్కోగలడని సీఎం జగన్ అన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు అనంతపురం వచ్చాడు. గోదావరి జిల్లాలకు కూడా వెళ్లాడు. పట్టాదారు పాసు పుస్తకం ఉండి, ఆత్మహత్య చేసుకుంటే పరిహారం అందని రైతు కుటుంబాన్ని చూపించగలవా? అని సవాల్ విసిరితే.. చూపించలేకపోయారు. సీసీఆర్సీ కార్డు ఉండి.. ఆత్మహత్యచేసుకుని ఉన్న కౌలు రైతును ఒక్కరినైనా చూపించగలవా? అంటే చూపించలేక పోయారు. మన కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఎంత బాధపడతామో.. అదే రకంగా రైతులు చనిపోతే ఆవేదన వ్యక్తంచేస్తూ వారికి తోడుగా నిలబడ్డాం. 458 కుటుంబాలకు చంద్రబాబు పరిహారం ఇవ్వకపోతే.. జగనన్న ప్రభుత్వం మాత్రమే వారికి ఇచ్చింది. ఈ జిల్లాలకు పోవాలి, ఇలా గ్రామాలకు పోవాలని అని ఆ దత్తపుత్రుడికి ఆ రోజు గుర్తుకు రాలేదు. పరిహారం ఇవ్వాలని చంద్రబాబుకు అనిపించలేదు. సంవత్సరాల కోవిడ్ తర్వాత టెన్త్‌పరీక్షలు జరిగాయి. పరీక్షలు లేకుండా పాస్ చేసుకుంటూ రెండేళ్లు వచ్చాం. 67శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారు. గుజరాత్‌లో 65శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. రెండేళ్ల తర్వాత పరీక్షలు రాసిన పిల్లలకు ఆత్మస్థైర్యం కల్పించే మాటలు చెప్పాలి. సప్లిమెంటరీ తీసేసి.. రెగ్యులర్‌గానే వారిని భావిస్తూ వారికి మళ్లీ పరీక్షలు పెడుతున్నాం. ఆ పిల్లలను సైతం రెచ్చగొట్టడానికి, చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. మన పిల్లలకు ఇవ్వాల్సింది క్వాలిటీ చదువులు. ప్రపంచంతో పోటీపడేటప్పుడు వారి చదువుల్లో క్వాలిటీ ఉండాలి. విద్యారంగంలో తీసుకు వస్తున్న మార్పులను తట్టుకోలేక దాన్ని కూడా రాజకీయంచేస్తున్నారని మండిపడ్డారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com